


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

రఘురామకృష్ణరాజును మనస్ఫూర్తిగా టీడీపీలోకి ఆహ్వానిస్తున్నాం. ఐదేళ్లు జగన్‌పై రఘురామ పోరాడారు. ఒక ఎంపీని నియోజకవర్గానికి రాకుండా చేశారు. రఘురామను చిత్రహింసలు పెట్టారు. రాష్ట్రపతి, గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం. కోర్టుల జోక్యంతో రఘురామ బయటపడ్డారు. వివేకా హంతకుడ్ని పక్కన పెట్టుకుని.. బాబాయ్‌ని ఎవరు చంపారో దేవుడికి తెలుసంటాడు. రాష్ట్రం, జనం కోసమే మూడు పార్టీలు జట్టు కట్టాయి.

- నారా చంద్రబాబునాయుడు


గుంటూరు నగరంలో
**వైసీపీకి భారీ షాక్!**
2వేల మందితో
టీడీపీలో చేరిన తాడిశెట్టి మురళి 9

**నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గాల్లో నిజం గెలవాలి** 8

**కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల** 18


### పింఛన్‌దారుల మృతికి కారకుడైన..

# జగన్ వెంటనే రాజీనామా చేయాలి

**రాజకీయ కుట్రలకు అవ్వాతాతలను బలిచేశారని మండిపడ్డ చంద్రబాబు**

- శవాలతో నీచ రాజకీయాలు జగన్ నైజం
- ఏప్రిల్, మే, జూన్ మాసాలకూ పెంచిన రూ.4 వేల పింఛన్ వర్తింపు
- ప్రతి ఇంటికీ పెద్ద కొడుకునవుతా... నేరుగా ఇంటికే పింఛన్ అందిస్తా
- వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం
- నాది సమాజ హితం... జగన్‌ది స్వార్థం

2



78

**కౌంట్‌డౌన్ కామెంట్రీ**



ఏపీ పేదవర్గాల ప్రజలంతా నా వాళ్లంటూ ఎన్నికల సభల్లో ఊదరగొడుతున్నారు జగన్‌రెడ్డి. పింఛనులు పంపిణీ చేసే విషయంలో మాత్రం పేదలపై ప్రేమ ఎక్కడా కనిపించకపోవడం విడ్డూరం.

*వేలకోట్ల ముఖ్యమంత్రి*
*పెదవిపైన పేదగళం!*
*దెయ్యాలే వేదాలను*
*వల్లించుటే జగనిజం!!*

*పింఛనులూ ఇవ్వలేని*
*చేతగాని దద్దమ్మవు!*
*అవ్వతాత ఉసురుతీయు*
*కపటగాలి దెయ్యానివి.!!*

*నిరుపేదల క్షుద్బాధకు*
*నీవే కద కారణం..*
*ఏడ్చి ఏడ్చి మొత్తుకున్న*
*కరగలేదు పాషాణం!!*

*బాబుతోటి నీకేమిటి*
*యేదవుంది పోలిక..!*
*ఎవరెస్టుకు ఎర్రదిబ్బ*
*సరిసమాన-మవుతుందా...!!*

-మహాదేవ

## నాది సేవ! జగన్‌ది దోపిడీ!!



- సమర్థ నాయకత్వంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం
- ధరల బాదుడు లేని సంక్షేమాన్నిస్తా
- తొలి సంతకం మెగా డీఎస్సీపైనే
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా
- సూపర్ సిక్స్‌తో ప్రజా జీవితాల్లో వెలుగు
- టిడ్కో ఇళ్లకు శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు
- 160 ప్లస్ సీట్లలో గెలిపించే బాధ్యత మీది
- పాలకొల్లు ప్రజాగళంలో చంద్రబాబు పిలుపు
- తెదేపాలో చేరిన రఘురామ కృష్ణంరాజు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు

4

### పింఛన్లు ఇవ్వటం చేతకాక

## చంద్రబాబుపై విషప్రచారం

వైసీపీ ప్రభుత్వ తీరుపై భువనేశ్వరి ఆగ్రహం



6

### సింగిల్‌గా కాదు..

## శవాలతో వస్తున్న జగన్

- 2014లో తండ్రి, 2019లో బాబాయి శవంతో రాజకీయం
- ఇప్పుడు పింఛనర్లను వాడుకుని లబ్ధి పొందే కుట్ర
- జగన్ తప్పుడు ప్రచారంపై నిప్పులు చెరిగిన లోకేష్

- వివరాలు 5 పేజీలో..

### అధికారంలోకి రాగానే..

## భూహక్కు చట్టం రద్దు

*అది అమల్లోకి వస్తే ప్రజల ఆస్తులు తాకట్టే*

- రైతు సమస్యలపై జగన్‌కు అవగాహన లేదు
- రాష్ట్రంలో అన్ని వర్గాలూ సంక్షోభంలో ఉన్నాయి
- సూపర్-6 పథకాలతో ప్రజా జీవితాల్లో వెలుగు
- నరసాపురం ప్రజాగళంలో చంద్రబాబు

- వివరాలు 3 పేజీలో..


33 మంది పింఛన్‌దారుల మృతికి కారణమైన
**సీఎస్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలి**
- కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ 7

మా అభ్యర్థులపై ఉన్న
**కేసుల వివరాలు తెలపండి**
- డీజీపీకి టీడీపీ నేతల వినతి 10

ప్రచారంలో
**'కోడ్' ఉల్లంఘిస్తున్న జగన్‌రెడ్డి**
- సీఈసీకి టీడీపీ నేత వర్ల రామయ్య లేఖ 10

చైతన్యరథం

## పింఛన్‌దారుల మృతికి కారకుడైన..

# జగన్ వెంటనే రాజీనామా చేయాలి

### రాజకీయ కుట్రలకు అవ్వాతాతలను బలిచేశారని మండిపడ్డ చంద్రబాబు

- శవాలతో నీచ రాజకీయాలు జగన్ నైజం
- ఏప్రిల్, మే, జూన్ మాసాలకూ పెంచిన రూ.4 వేల పింఛన్ వర్తింపు
- ప్రతి ఇంటికీ పెద్ద కొడుకునవుతా... నేరుగా ఇంటికే పింఛన్ అందిస్తా
- వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం
- నాది సమాజ హితం... జగన్‌ది స్వార్థం
- మీడియా సమావేశంలో చంద్రబాబు



నల్లజర్ల(చైతన్యరథం): రాజకీయ కుట్రతో పింఛన్ దారుల మరణాలకు కారకుడైన జగన్ సీఎం పదవికి రాజీనామా చేసి తక్షణమే వైదొలగాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రలతో ప్రజల ప్రాణాలు తీస్తూ జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో శుక్రవారం చంద్రబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయాల్లో చేసే మంచి పనులతో ఓట్లు అడగాలి... కానీ తప్పుడు ప్రచారాన్ని చేసి లబ్ధిపొందడం సరికాదని హితవు పల కారు. వైసీపీ డీఎన్ఏలోనే శవరాజకీయాలు ఉన్నా యని విమర్శించారు. తండ్రి చనిపోతే దాన్ని రాజకీయ లబ్ధికి వాడుకున్నారు. గత ఎన్నికల్లో బాబాయిని చంపి నెపం మాపై నెట్టి సానుభూతితో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో వృద్ధులను చంపేసి రాజకీయం చేయాలని చూస్తున్నారు. ఈ కుట్రలో అధికారుల పాత్ర కూడా ఉంది. 1వ తేదీన ఇవ్వాల్సిన పింఛన్ ఎందుకివ్వలేదు. ఓడిపోతామన్న భయంతోనే అప్పు తెచ్చిన డబ్బులను సొంత కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టారు. మార్చితో బడ్జెట్ ముగుస్తుంది...దీంతో ముందే నిధులు ఖాతా నుండి తీసుకోవాలి. దీన్ని ముందే గమనించి డబ్బులు డ్రా చేసి పింఛన్లు అందిస్తే ఇబ్బందులు ఉండవు. స్వార్థ రాజకీయాల కోసం ఖజానా ఖాళీ చేసి 1వ తేదీన పింఛన్లు ఇవ్వలేదు. ఏప్రిల్ 3వ తేదీన ఇస్తామని మార్చి 27నే సర్క్యులర్ ఇచ్చారు. వాలంటీర్లతో పింఛన్ల పంపిణీ చేయించొద్దని మాత్రమే ఎలక్షన్ కమిషన్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులతో పంపిణీ చేయించుకోవచ్చని చెప్పింది. వాలంటీర్లతో పంపిణీ వద్దని చెప్పింది తప్పు.. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు ఇవ్వొద్దని ఎన్నికల కమిషన్‌చెప్పలేదు. పింఛన్ల పంపిణీ వాలంటీర్లతో కాకుండా ప్రభుత్వ ఉద్యోగులతో చేపట్టేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మార్చి 30వ తేదీన ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. వైసీపీ నేతలు వాలంటీర్లను ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని పథకం చేశారు. ఇన్నాళ్లు పార్టీ మీటింగ్‌లకు జనం రాకపోతే పథకాలు తొలగిస్తూ... వాలంటీర్లతో బెదిరించారు. రాజీనామా చేసిన వాలంటీర్ల నియామ కాలపైనే తన తొలిసంతకం అని జగన్ సిగ్గులేకుండా చెప్పాడు. వాలంటీర్లు తటస్థంగా ఉండాలని మేము మొదటి నుండి కోరుతున్నాం. వాలంటీర్ వ్యవస్థకు మేము వ్యతిరేకం కాదు...మేము వచ్చిన తర్వాత కూడా వ్యవస్థను కొనసాగిస్తాం. మంచి చదువున్న వారికి మెరుగైన భవిష్యత్ కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వం మళ్లీ వచ్చే ప్రసక్తే లేదు. వైసీపీ నేతలు వాళ్ల రాజకీయం కోసం వాలంటీర్లను ఇబ్బంది పెడుతున్నారు. వాలంటీర్లపై కేసులు పెడితే ఉద్యోగాలు వస్తాయా? నా హయాంలో పంచాయతీ, రెవెన్యూ అధికారులతో పింఛన్లు పంపిణీ చేశాను. నేడు రాష్ట్రంలో 1.35 వేల మంది వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఉన్నారు. వారితో పింఛన్లు అందిస్తే ఒక్క రోజులోనే ఇవ్వొచ్చు. నేను ఇటీవల సీఎస్, ఈసీతో కూడా మాట్లాడాను... పంపిణీ చేసే వ్యవస్థ ఉంది...ఈ ప్రభుత్వం కావాలనే వృద్ధులను ఇబ్బంది పెట్టేందుకు చూస్తోందని చెప్పా. ఇంటింటికీ వెళ్లి పింఛన్ అందిస్తామని సీఎస్ చెప్పారు...మరి ఎందుకు చేయలేదు? 1వ తేదీన ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు. 3వ తేదీ ఉదయం నుంచే పింఛన్లు పంపిణీ చేస్తామని ప్రకటించి, సాయంత్రం అరకొరగా డబ్బులు విడుదల చేశారు. రెండు రోజుల పాటు పింఛన్‌దారులను సచివాలయాల చుట్టూ పదేపదే తిప్పించుకున్నారు. కదలలేని స్థితిలో ఉన్నవారికి ఇంటివద్దనే పింఛన్లు ఇస్తామని అధికారులు చెప్పినప్పటికీ లబ్ధిదారులను మంచాలు, వీల్‌చైర్లో తీసుకురావడం రాజకీయ విన్యాసం కాక మరేమిటని చంద్రబాబు ప్రశ్నించారు.

### పింఛన్లపై పేటెంట్ హక్కు టీడీపీదే

గతంలో ఎన్టీఆర్ రూ.30లతో పింఛన్ విధానాన్ని తెచ్చారు. తర్వాత నేను రూ.75 చేశా...2004లో రాజశేఖర్ రెడ్డి వచ్చి రూ.200 చేశారు. 2014లో నేను మళ్లీ వచ్చాక రూ. 200 ఒకేసారి రూ.1000 చేశాను. ఖర్చులు పెరిగాయని ఆలోచించి రూ.2 వేలు చేశాను. జగన్ వచ్చాక ఇచ్చింది ఎంత.. ఐదేళ్లలో వెయ్యి పెంచారు. పింఛన్లపై పేటెంట్ హక్కు టీడీపీదే. టీడీపీ హయాంలో ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానని చెప్పి ఆదుకున్నా. ఒక నెలలో తీసుకోకపోయినా మరో నెలలో తీసుకునే వెసులుబాటు కల్పించాం. రాష్ట్రంలో ఎక్కడున్నా పింఛన్ తీసుకునే విధానాన్ని తీసుకొచ్చా. కానీ జగన్ నీచాతినీచంగా ప్రవర్తిస్తున్నారు. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదన్న ఉద్దేశంతో ఈసీ ఇచ్చిన ఆదేశాలను వక్రీకరించారు. దీనిపైనా ఈసీ చర్యలు తీసుకోవాలి. ఎన్నికల కోడ్ వచ్చాక ప్రభుత్వ అధికారాలు పరిమితిలో ఉంటాయి. వాలంటీర్లు లేకపోతే పంచాయతీ, సచివాలయ అధికారులు ఏమయ్యారు.? ఒక్కొక్కరు 50 ఇళ్లకు ఇవ్వొచ్చు...ఎందుకు ఇవ్వలేదు.? సైకో సీఎం ఇవ్వొద్దని అడ్డుపెడితే అధికార యంత్రాంగం ఆగిపోతుందా? జగన్ తో సీఎస్ జవహర్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ ధనుంజయ్ రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధరరెడ్డి కుమ్మక్కై ఇష్టానుసారంగా వ్యవహరించి ప్రజల ప్రాణాలు తీశారు. సీఈసీ దీనిపై విచారణ చేయాలి. నేను మెగా డీఎస్సీపై తొలిసంతకం పెడతానని చెప్పా... జగన్ వాలంటీర్ల నియామకాలపె సంతకం పెడతా అన్నాడు. నాది సమాజ హితం..జగన్ ది స్వార్థం. దుర్మార్గపు ఆలోచనతో ఈ ప్రభుత్వం ప్రజల్ని ఇబ్బంది పెట్టి దాన్ని ప్రతిపక్షాలపై నెట్టడం అత్యంత నీచం. రాజకీయ స్వార్థం కోసం ప్రభుత్వమే కుట్రలు చేసి ప్రజల ప్రాణాలు తీసి ప్రతిపక్షాలపై నెట్టి నీచరాజకీయం చేస్తోంది. వృద్ధులు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్ ఇవ్వడం అనవాయితీగా వస్తోంది. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా గత ప్రభుత్వం కంటే మెరుగైన సంక్షేమం ఇచ్చి పేరు తెచ్చుకుంటుంది. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వమే ఇబ్బంది పెట్టడం బాధాకరమని చంద్రబాబు అన్నారు.

### పెంచబోయే పింఛన్ ఏప్రిల్, మే, జూన్ మాసాలకూ వర్తింపు

అధికారంలోకి రాగానే అర్హులకు రూ.4వేల పెన్షన్ ఇవ్వబోతునున్నాం. మేము పెంచబోయే పింఛన్ ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ మాసాలకు కూడా వర్తిస్తుంది... మూడు నెలలకు పెరిగే పింఛన్ మొత్తం రూ.3 వేలను జూలై నెలలో రూ.4 వేలతో కలిపి ఇస్తాం. బీసీలకు 50ఏళ్లకే పింఛన్ ఇస్తాం. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి పథకం ఇవ్వడం నా బాధ్యత. జగన్ మాయల ఫకీరు కంటే దారుణం. ఎప్పుడు వచ్చి ఎవరి నెత్తిన చేయిపెట్టి, ఎవర్ని శవం చేస్తాడో తెలీదు. డప్పు కళాకారులకు పింఛన్ తొలగించారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా ఇంటికొచ్చి పింఛన్ అందిస్తా. ప్రభుత్వ దుర్మార్గాన్ని ప్రజలకు వివరిస్తాం. సైకోలు తాత్కాలికంగా ఆనందపడతారు... కానీ అంతిమంగా ధర్మమే గెలుస్తుంది. బకాసురుడు, రావణాసురుడు, దుర్యోధనుడు, ఎంతో మంది రాక్షసులను చూశాం.. వాళ్లు కూడా చివరకు శిక్ష అనుభవించారు. జగన్ ఒక దుర్మార్గుడు. స్వార్థం కోసం ఎప్పుడూ లేని విధంగా అధికార యంత్రాగాన్ని ఉపయోగించుకున్నారు. వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే... తప్పుడు పనులు చేసి అనవసరంగా ఇరుక్కోవద్దని అధికారులకు చంద్రబాబు హితవు పలికారు.



చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండల జడ్పీటీసీ సంగా పద్మజారెడ్డి శుక్రవారం టీడీపీలో చేరారు. తన భర్త సంగా బాబురెడ్డి, అనుచరులతో కలిసి వచ్చి నల్లజర్లలో చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ పులవర్తి నాని, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే..

# భూహక్కు చట్టం రద్దు

- అది అమల్లోకి వస్తే ప్రజల ఆస్తులు తాకట్టే
- రైతు సమస్యలపై జగన్‌కు అవగాహన లేదు
- కూటమి సర్కారులో ప్రతి రైతుకూ రూ.20వేలు
- ఏటా పెట్టుబడి సాయం సమకూరుస్తా...
- నకిలీ మద్యం అరికట్టి ప్రజాప్రాణాలు కాపాడుతా
- రాష్ట్రంలో అన్ని వర్గాలూ సంక్షోభంలో ఉన్నాయి
- సూపర్-6 పథకాలతో ప్రజా జీవితాల్లో వెలుగు
- నరసాపురం ప్రజాగళంలో చంద్రబాబు ప్రకటన




నరసాపురం (చైతన్య రథం): భూహక్కు చట్టం అమల్లోకి వస్తే ప్రజల ఆస్తులు తాకట్టేనని, తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జగన్ కొత్తగా తెచ్చిన భూహక్కు చట్టంవల్ల ఎవరి ఆస్తులకూ రక్షణ ఉండదన్నారు. బ్రిటీష్ పాలకులు కూడా చేయని ఘోరమైన పనులు జగన్ చేస్తున్నాడని మండిపడ్డారు. భూదాహంతో ఇటీవల ఒంటిమిట్టలో చేనేత కుటుంబాన్ని జగన్‌రెడ్డి ముఠా బలితీసుకుందన్నారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడారు. "ఈ ఎన్నికల్లో మీరు రెండు బటన్లు నొక్కాలి. పార్లమెంట్ అభ్యర్థికి కమలం గుర్తుపై. ఎమ్మెల్యే అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తుపై నొక్కాలి. ఆ గాజు గ్లాస్ జగన్ గుండెల్లోకి దూసుకుపోవాలి. రాబోయే ఎన్నికలు మన జీవితాలు సరిదిద్దుకునేందుకు వచ్చే అవకాశం' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### అన్ని వర్గాలు సంక్షోభంలో పడ్డాయి

ఐదేళ్లుగా జలగ పాలనలో అందరం బాధితులయ్యాం. జీవితాలు బుగ్గిపాలయ్యాయి. యువత జీవితం చీకట్లోకి నెట్టబడింది. మొత్తంగా రాష్ట్రంలోని అన్ని వర్గాలూ సంక్షోభంలో పడ్డాయని జగన్ పాలనపై విరుచుకుపడ్డారు. ఏపీలో ఒక్క రైతైనా బాగున్నాడా? కాటన్‌దొర ధవళేశ్వరం బ్యారేజ్ కట్టాడు.నేటికీ ఆయన మన మనసులో నిలిచిపోయాడు. మనకు తిండి పెట్టే రైతన్న పరిస్థితి జగన్ పాలనలో కుదేలైంది. రైతు సమస్యలపై జగన్‌కు అవగాహన లేదు. రైతంటే గౌరవం లేదు. సాగును, రైతును ముంచేశాడు. గోదావరి డెల్టా చరిత్రలో ఇంతటి దయనీయ స్థితి ఎప్పుడూ చూడలేదు. ధాన్యం నింపుకోవడానికి రైతులకు కనీసం గోనెసంచి ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రం ఉందన్నారు. 'దేశం మొత్తంలో మన రాష్ట్రంలోనే 93 శాతం మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. 2014లో మన ప్రభుత్వమే రైతు రుణమాఫీ చేసింది. వ్యవసాయాన్ని లాభసాటిగ చేశాం. కోస్తాలో ఆక్వా రంగాన్ని ఆదుకున్నాం. రైతు భరోసాకింద రూ.12,500 ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి... రూ.7,500లే ఇచ్చి చేతులు దులుపుకున్నాడు జగన్' అని విమర్శించారు.

### ఆక్వారంగానికి పూర్వవైభవం

'జగన్ మాటలు చూస్తే కోటలు దాటతాయి. చేతలు మాత్రం గడప దాటవు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే ఆక్వా రంగానికి పూర్వ వైభవం తెస్తాం. రూ.1.50లకే కరెంటు ఇస్తాం. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇచ్చి ఆదుకుంటాం' అని ప్రకటించారు. రాజకీయాలంటే సేవాభావమని పవన్ కల్యాణ్ చాటిచెప్పాడని, జన సైనికులు ఉత్సాహంగా ఉన్నారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మరోసారి నష్టపోకూడదనే ఉద్దేశంతో పొత్తుకు చొరవ చూపింది పవన్ కల్యాణే. మేమంతా జట్టు కట్టాం. దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టాలని నరేంద్ర మోదీ కష్టపడుతున్నారు. మోదీ నాయకత్వంలో 2047కి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తయారవుతుంది. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే. ఏపీలో 160పైగా ఎమ్మెల్యే స్థానాలు మనమే గెలుస్తున్నాం" అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

### 5వ తారీకు వచ్చినా జీతాల్లేవ్..

ఈ ఐదేళ్లలో జగన్‌రెడ్డి రూ.13 లక్షల కోట్లు అప్పు తెచ్చి మన నెత్తిపై కుంపటి పెట్టాడు. 5వ తారీకు వచ్చినా అంత వరకూ ఉద్యోగులకు జీతాలు పడలేదు. వృద్ధులకు పింఛను ఇవ్వకుండా శవ రాజకీయాలు చేసిన నీచుడు జగన్. వైసీపీ డీఎన్ఏలోనే శవ రాజకీయం ఉంది. తండ్రి చనిపోతే సానుభూతి పొందాడు. బాబాయ్‌ని తానే చంపించి ఓటేయమని అడిగాడు. పాత సినిమాలో నాగభూషణం ఉండే వాడు. వాళ్లే చంపేసి వాళ్లే దండేసి ఆ కేసు వేరే వారిపై తోస్తాడు. అలాంటి వ్యక్తిత్వం జగన్‌ది. ఫ్యాన్ అరిగిపోయింది. తిరగని ఫ్యాన్ మనకు అవసరమా? ఫ్యాన్‌ను ముక్కలు ముక్కలు చేసి చెత్తకుప్పలో పడేయాలి. బచ్చా జగన్‌కు నేనేంటో చూపిస్తా. నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ స్పీడ్ పెంచాలి. జాబ్ రావాలంటే ఎన్డీఏ రావాలి. పరిశ్రమలు తెచ్చే శక్తి మాకే ఉంది' అంటూ ప్రజలను, పార్టీ శ్రేణులను చంద్రబాబు ఉత్సాహపర్చారు.

### సూపర్-6తో ప్రజా జీవితాల్లో వెలుగులు

దేశంలోనే 24 శాతం నిరుద్యోగత ఉన్న రాష్ట్రం ఏపీ. భవిష్యత్‌లో యువతకు రూ.20 లక్షలఉద్యోగాలు ఇస్తాం. మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. యేటా జాబ్ క్యాలండర్ ఇస్తాం. ఉద్యోగాలు ఇచ్చేవరకూ నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. నరసాపురంలో యువతకు స్థానింగానే ఉద్యోగాలు ఇస్తాం. జగన్‌రెడ్డి మనకు ఏం చేశాడయ్యా అంటే జే బ్రాండ్ తెచ్చాడు. డ్రగ్స్‌తో యువత భవిష్యత్ నాశనం చేశాడు. వైసీపీ నేతలే గంజాయి అమ్మే పరిస్థితులు తెచ్చారంటే ఏమనాలి?. అన్ని చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులపాలు చేసిన జగన్‌రెడ్డిని చిత్తుగా ఓడించండి. సూపర్ -6 కార్యక్రమాల ద్వారా మీ జీవితాల్లో వెలుగులు తెస్తాం. మహిళలకు డ్వాక్రా పెట్టింది నేను. ఆస్తిలో మహిళలకు సమానహక్కు ఇచ్చింది టీడీపీ. ఉద్యోగాలు, కాలేజీల్లో రిజర్వేషన్లు పెట్టింది టీడీపీ. మహాశక్తి ద్వారా మహిళలను ఆర్థికంగా ఆదుకుంటాం. ఆడబిడ్డల భద్రతకు భరోసా ఇస్తాం. రూ.10 ఇచ్చి రూ.100 దోచే మనిషి జగన్‌రెడ్డి" అని విమర్శించారు.

### నకిలీ బ్రాండ్లు అరికడతాను..

నేను, నరేంద్రమోదీ చేసేది సంపద సృష్టి. నేను సీఎంగా అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఇప్పుడున్నాయా? ఆనాడు బడ్జెట్‌లో 19.9 శాతం సంక్షేమానికి ఖర్చు చేశాం. నేడు 10 శాతం కూడా ఖర్చు చేయడంలేదు. సంక్షేమ పథకాలను కక్షపూరితంగా రద్దు చేసి మాయమాటలు చెబుతున్న జగన్‌రెడ్డి ఒట్టి బటన్ నొక్కుతున్నాడు. జగన్ నొక్కే బటన్ కూడా నిలిచిపోయింది. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఆస్తుల మేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. మత్స్యకారులను ఆదుకుంటాం. వలలు, బోట్లు, డీజిల్ సబ్సిడీలు పునరుద్ధరిస్తాం. చుట్టుపక్కల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. వశిష్ట గోదావరిపై బ్రిడ్జ్ నిర్మిస్తామని చంద్రబాబు ప్రకటించడంలో సభికుల నుంచి ఒక్కసారిగా హర్షధ్వానాలు వెల్లువెత్తాయి. పేదలకు 2 సెంట్ల భూమిస్తాం. సురక్షిత మంచినీరు అందిస్తాం. రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించండి. ఒకప్పుడు క్వార్టర్ రూ.60... ఇప్పుడు రూ.200. డిజిటల్ పేమెంట్స్ లేవు. తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపేందుకు నకిలీ మద్యంతో మహిళల మాంగళ్యాలు తెంచాడు జగన్' అని పాలనా వైఫల్యాలపై చంద్రబాబు విరుచుకుపడ్డారు.









# నాది సేవ! జగన్‌ది దోపిడీ!!

- సమర్థ నాయకత్వంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం
- ధరల బాదుడు లేని సంక్షేమాన్నిస్తా
- తొలి సంతకం మెగా డీఎస్సీపైనే
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా
- సూపర్ సిక్స్‌తో ప్రజా జీవితాల్లో వెలుగు
- టిడ్కో ఇళ్లకు శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు
- 160 ప్లస్ సీట్లలో గెలిపించే బాధ్యత మీది
- పాలకొల్లు ప్రజాగళంలో చంద్రబాబు పిలుపు
- తెదేపాలో చేరిన రఘురామ కృష్ణంరాజు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు



పాలకొల్లు (చైతన్య రథం): ప్రజలకు సేవ చేయడమే రాజకీయమని తెలుగుదేశం ఆలోచిస్తుందని, ప్రజలను దోచుకోవడమే రాజకీయమన్నది జగన్‌రెడ్డి వైఖరని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చేవి రాజకీయాలేనని, ప్రతి ఒక్కరూ రాజకీయాల గురించి ఆలోచించాలన్నారు. సమర్థ ప్రభుత్వం, సమర్థ నాయకుడు అధికారంలో ఉంటే రాష్ట్రం అభివృద్ధి పథాన నడుస్తుందని, ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా శుక్రవారం పాలకొల్లు సభలో చంద్రబాబు మాట్లాడారు. మనం తెలుగు జాతిని ప్రపంచంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలపాలని ప్రయత్నిస్తే.. జగన్‌రెడ్డి సంపద పెంచుకోవాలని ప్రయత్నించాడన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని అందించి, భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందిస్తే ప్రపంచాన్ని శాసించే శక్తులుగా మనం మారగలుగుతామని చంద్రబాబు ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటి పాలకొల్లులో ప్రజలు, పార్టీ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే -తాడేపల్లి పిల్లి వెన్నులో వొణుకు పుట్టడం ఖాయమన్నారు. ఆడ బిడ్డల పట్టుదల, యువత కేరింతలు రాష్ట్రమంతా ఒకేలా ఉందని, ఈ జోరులో వైసీపీ కొట్టుకుపోవడం తథ్యమని అంటూ, ఇక్కడి జనాదరణ చూస్తుంటే ఎన్నికల్లో కూటమి విజయకేతనం ఖాయమన్నారు.

### శ్రావణంలో సామూహిక గృహప్రవేశాలు

టీడీపీ ఐదేళ్లకాలంలో 12.5 లక్షల ఇళ్లు కట్టిస్తే.. జగన్‌రెడ్డి సెంటు పట్టా పేరుతో వేల కోట్లు దోచేశాడని చంద్రబాబు దుయ్యబట్టారు. తెలుగుదేశం హయాంలో టిడ్కో ఇళ్లు కట్టడమే కాదు, సౌకర్యాలన్నీ కల్పించి గేటెడ్ కమ్యూనిటీ తరహాలో తయారు చేశామన్నారు. తాను చేయకపోగా, మనం చేసిన ప్రాజెక్టునూ జగన్‌రెడ్డి సర్వనాశనం చేశాడన్నారు. పాలకొల్లులో 7159 ఇళ్లు కట్టించామని, అధికారంలోకి రాగానే లబ్ధిదారులకు అవి అందేలా ఎమ్మెల్యే అభ్యర్థి రామానాయుడికి బాధ్యత అప్పగిస్తానన్నారు. ఉచితంగా ఇళ్లివ్వడమే కాదు, శ్రావణమాసంలో సామూహిక గృహప్రవేశాలు చేసుకోవచ్చని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్‌లా తనకు కక్షలేదని, ఇప్పుడు కేటాయించిన స్థలాల్లోనూ ఇళ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఆస్తులు సృష్టిస్తానే తప్ప, జగన్ మాదిరి విధ్వంసం చేయనన్నారు. పాలకొల్లులో ఆర్యవైశ్యులు ఎక్కువ ఉన్నారని, సంపాదించిన మొత్తంలో కొంత సేవాతత్పరతకు వినియోగిస్తారని అంటూ, వాళ్లను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### రైతును రాజును చేస్తా

జగన్ పాలనలో రాష్ట్రంలోని ఏవర్గమూ సంతృప్తికరంగా లేదని చంద్రబాబు దుయ్యబట్టారు. దేశానికి అన్నంపెట్టే గోదావరి డెల్టాలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనాలంటే ఎదురు డబ్బులివ్వాల్సిన దుస్థితి ఉందని, ప్రశ్నించేవారిని నిలువరించడం, అడ్డొచ్చిన వారిపై కేసులు పెట్టడం జగన్‌రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. రైతులందరికీ న్యాయం చేసి రైతును రాజుగా మార్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. రైతు కూలీలు, కౌలు రైతులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా సాగు ఎక్కువ. జగన్ రివర్స్ పాలనకు రొయ్యల సాగూ రివర్స్‌లో పడింది. టీడీపీ హయాంలో ఆక్వా, హార్టీ కల్చర్‌కు అధిక ప్రాధాన్యమిచ్చాం. జగన్ ఈ రంగాన్నీ సర్వనాశనం చేశాడు. మళ్లీ ఎన్డీఏ పాలనలో రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇచ్చి ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### యువతను ప్రపంచశక్తిగా మారుస్తా

యువతను ప్రపంచశక్తిగా మార్చేందుకు అవసరమైన విధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టానని చంద్రబాబు అన్నారు. పాతికేళ్ల క్రితం ఐటీని ప్రోత్సహించి హైదరాబాదును ఐటీకి కేంద్రంగా మార్చి అభివృద్ధి చేశానన్నారు. ఈ రోజు ప్రపంచ ఐటీ రంగాన్ని తెలుగువారు శాసిస్తున్నారంటే దానికి కారణం నాడు వేసిన పునాదులేనన్నారు. జగన్ ఇంగ్లీష్ నేర్పిస్తున్నానంటున్నాడు. ఇంగ్లీష్‌తోనే ఉపాధి రాదనే కనీస జ్ఞానం లేకపోతే ఎలా? అని నిలదీశారు. యువతకు ఏంచేస్తే మెరుగైన ఉద్యోగాలు పొందుతారో ఆలోచించాను. ఆ దిశగా అడుగులు వేశానన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ పెట్టాడా? ఒక్క జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా? ఒక్క ఉద్యోగం ఇచ్చాడా. ఒక్క పరిశ్రమ తెచ్చాడా? యువతకు జగన్ రెడ్డి చేసింది గుండు సున్నా అని విమర్శించారు.

యువత భవిష్యత్తుకు నాది గ్యారెంటీ అని చంద్రబాబు ప్రకటించారు. యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చే బాధ్యత నేను తీసుకుంటానని, తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతానన్నారు. ప్రతి యువతకు నిరుద్యోగ భృతి అందిస్తానని, వర్క్ ఫ్రం హోం చేసుకునేలా ప్రపంచస్థాయి కంపెనీలను ఏపీకి తీసుకొస్తానన్నారు. ప్రతి మండలంలో ఐటీ వర్క్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు తోడుగా నిలుస్తానని ప్రకటించారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని ఏలబోతోంది. ఆ దిశగా యువతను ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ హయాంలో ఇసుక ఉచితం. కానీ ఇప్పుడు ట్రాక్టర్ ఇసుక రూ.5000 అయింది. ఆ సొమ్మంతా ఇసుక మాఫియా మేసేస్తోంది. ఇసుక మాఫియా నాయకుడు జగన్ ఒడ్డికి పోతోంది. ఇసుక దోచుకుంటూ భవన నిర్మాణ కార్మికుల్ని రోడ్డున పడేశాడు. కానీ, ఎన్డీఏ వచ్చాక ఉచిత ఇసుక అందిస్తామని ప్రకటించారు.

### సూపర్ సిక్స్‌తో జీవితాల్లో వెలుగు

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజా జీవితాల్లో వెలుగు నింపుతానని చంద్రబాబు ప్రకటించారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకూ నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18000 అందిస్తామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఏటా రూ.15000 ఇస్తామని, ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ వర్తింప చేస్తానన్నారు. అలాగే దీపం కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ఆడబిడ్డల ద్వారా కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసిన జగన్‌కు, సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకూ అన్ని సంక్షేమ పథకాలూ పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారు.

బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తున్నాం. 50 ఏళ్లకే బీసీలకు పెన్షన్ ఇంటివద్దనే రూ.4000 అందిస్తాం. సబ్ ప్లాన్ సక్రమంగా ఖర్చు చేస్తా. జగన్ రెడ్డి స్థానిక సంస్థల్లో రద్దు చేసిన 34శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తా. అన్ని నామినేటెడ్ పదవుల్లోనూ 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా. అవసరమైన మేరకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులిస్తా. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అండగా నిలుస్తా. జగన్‌రెడ్డి కావాలని ఆపేసిన పెన్షన్లను ఈనెల నుండే వర్తింపజేస్తా. మూడు నెలల పెన్షన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తానని హామీ ఇచ్చారు.

విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదు. ఇసుక ఉచితంగా అందిస్తాం. నిత్యావసర ధరలు నియంత్రిస్తా. చేనేతలకు ప్రత్యేక పాలసీలు తీసుకొస్తా. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలందరికీ అండగా నిలుస్తాను. నియోజకవర్గ అభివృద్ధిక నేను అండగా నిలుస్తాను.



## నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా: బాబు

పాలకొల్లు (చైతన్య రథం): పాలకొల్లు సెగ్మెంట్‌ను అన్ని విధాలా తీర్చిదిద్దుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. విజ్జేశ్వరం, పాలకొల్లు నుండి అన్ని గ్రామాలకూ సురక్షిత నీరు ఇస్తాను. నూరు పడకల ఆస్పత్రి పూర్తి చేస్తా. డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తా. రైతులకు పుంతరోడ్లు, కాల్వ రోడ్లను అభివృద్ధి చేస్తా. అధికారంలోకి రాగానే సర్పంచ్‌ల బిల్లులు క్లియర్ చేస్తా. మళ్లీ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తా. సర్పంచులకు విధులు, నిధులు ఇచ్చి బాధ్యతలు పునరుద్ధరిస్తా. ప్రజాస్వామ్య విలువల కోసం , గ్రామ స్వరాజ్యం కోసం పని చేయండి. దమయపర్తి డ్రైన్ పూర్తి చేస్తా. నక్కల దిబ్బ, గాజుగొప్పులో సెంటు పట్టా పేరుతో దగా చేశారు. పట్టణానికి సమీపంలో స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టిస్తాను. బందాడ వెంకట్రాజగుప్త- ఎన్టీఆర్ కళాక్షేత్రం, గీత కార్మికుల కమ్యూనిటీ భవనం, ముస్లిం షాదీఖానా పనులు ఆరు నెలల్లో పూర్తి చేస్తానని చంద్రబాబు ప్రకటించారు.

### నిస్వార్థ సేవకు నిమ్మల చిరునామా

మే 13న జరిగే ఎన్నికలలో ఒక బటన్ సైకిల్‌పై నొక్కి నిమ్మల రామానాయుడిని, మరో బటన్ కమలం గుర్తుపై నొక్కి శ్రీనివాసవర్మను పార్లమెంట్‌కు గెలిపించాలని పిలుపునిచ్చారు. నిమ్మల వద్ద డబ్బు లేదు కానీ, కష్టాలు తీర్చాలనే తపన మనస్తత్వం ఉందన్నారు. రెండో వ్యక్తి శ్రీనివాసవర్మ సామాన్య కార్యకర్తను గుర్తించి ఎంపీగా అవకాశం ఇచ్చారు. మూడు పార్టీల జట్టు కేవలం రాష్ట్ర ప్రజల కోసం మాత్రమే. కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే -అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తామన్నారు.

## జగన్ అరాచకానికి రఘురామ నిదర్శనం

**ప్రజాగళం వేదికపైనే పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు**

పాలకొల్లు (చైతన్య రథం): సైకో పాలనలో ప్రాణాలొడ్డి ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐదేళ్లు పోరాడిన వ్యక్తి రఘురామకృష్ణరాజు అని చంద్రబాబు ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీలో చేరుతాననగానే సాదరంగా ఆహ్వానించానని అంటూ ప్రజాగళం వేదికపైనే పార్టీ కండువా కప్పి తెలుగుదేశంలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ -ఒక ఎంపీ తన నియోజకవర్గానికి రాకుండా చేసిన దుర్మార్గుడు జగన్ అని, రఘురామను పోలీసులు కస్టడీలో ఇష్టానుసారంగా చిత్రహింసలు పెట్టారన్నారు. దుర్మార్గుడి పాలన నుండి ప్రజాస్వామ్యాన్ని, పిల్లల భవిష్యత్తు కాపాడుకోవాలంటే ఇలాంటి పోరాటయోధులు అవసరం. అందుకే తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాని చంద్రబాబు అన్నారు. నంద్యాలలో వైసీపీ వేధింపులు భరించలేక అబ్దుల్‌సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడితే, కడప జిల్లా ఒంటిమిట్టలో చేనేత సోదరుడి ఆస్తుల్ని వైసీపీ నేతలు రాయించుకోవడంతో బాధతో కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే.. వందలాది మందిని వైసీపీ బలితీసుకుందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు. ఏ ప్రాణానికీ ష్యూరిటీ లేదు. ఆడ బిడ్డల శీలానికి రక్షణ లేదు. ఆస్తులకు గ్యారెంటీ లేదు. అందుకే నా పోరాటం. అందరం కలిసి ముందుకు వెళ్లి రాష్ట్రాన్ని కాపాడుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు.



ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ.. గతంలో నన్ను అరెస్టు చేసి ప్రాణాలకు ముప్పు తలపెట్టినపుడు రాత్రంతా న్యాయవాదులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడి చంద్రబాబు అండగా నిలిచారన్నారు. ఉన్నాను విన్నాను అంటూ కొంత మంది కబుర్లు చెబుతున్నారుగానీ, చంద్రబాబు నిజంగానే అండగా నిలిచి ప్రాణాలు కాపాడారన్నారు. అనివార్య కారణాలవల్ల నాలుగేళ్లపాటు నియోజక వర్గానికి, ప్రజలకు దూరంగా ఉండాల్సి వచ్చిందని, ప్రజల రుణం తీర్చుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. త్రిమూర్తుల కలయిక తథ్యమని ముందే చెప్పానని, అన్నట్టే జరిగిందని అంటూ, త్రిమూర్తుల కలయిక రాష్ట్రాన్ని కాపాడేదిగా ఉండబోతోందని రఘురామ ధీమా వ్యక్తం చేశారు.



తొలి తెలుగు టీవీ న్యూస్‌రీడర్

## శాంతిస్వరూప్ కన్నుమూత

హైదరాబాద్: తొలి తెలుగు టీవీ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ కన్ను మూశారు. హైదరాబాద్ లోని యశోదా ఆసుపత్రి లో శుక్రవారం ఆయన తుదిశ్వాస విడిచారు. రెండు రోజుల క్రితం ఆయన గుండెపోటుకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానల్‌లో ఆయన వార్తలు చదవడం ప్రారంభించారు. టెలీ ప్రాంప్టర్ లేకుండా కేవలం పేపర్ చూసి పదేళ్ల పాటు ఆయన వార్తలు చదివారు. న్యూస్ రీడర్ గా తెలుగు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారు. 2011లో పదవీ విరమణ పొందారు. రిటైర్ అయ్యేంత వరకు ఆయన వార్తలు చదువుతూనే ఉన్నారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును కూడా ఆయన అందుకున్నారు. శాంతిస్వరూప్ మృతి పట్ల రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. శాంతిస్వరూప్ భార్య రోజారాణి కూడా టీవీ యాంకర్‌గా పని చేశారు. కొంత కాలం క్రితమే ఆమె కన్నుమూశారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## మా అనుబంధం సుదీర్ఘమైనది

**- శాంతిస్వరూప్ మృతికి చంద్రబాబు సంతాపం**

అమరావతి(చైతన్యరథం): తొలి తెలుగు న్యూస్ రీడర్, యాంకర్, రచయిత శాంతిస్వరూప్ మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. తెలుగు దూరదర్శన్‌లో వార్తలు అనగానే మొదటగా గుర్తొచ్చేది శాంతి స్వరూప్. నేను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మేమిద్దరం కలిసి 'ప్రజలతో ముఖ్యమంత్రి' అనే కార్యక్రమాన్ని ప్రతి సోమవారం చేసేవాళ్లం. ఆరు సంవత్సరాల పాటు సాగిన ఈ కార్యక్రమంలో ప్రజలు నేరుగా తమ సమస్యలను చెప్పుకుని పరిష్కారం పొందేవారు. ఈ విధంగా మా అనుబంధం సుదీర్ఘమైనది. శాంతి స్వరూప్ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ... ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వార్తలు చదవినట్లుగా కాక.. చెప్పినట్లుగా ఉండేవి

**- శాంతిస్వరూప్ మృతికి అచ్చెన్నాయుడు సంతాపం**

అమరావతి(చైతన్యరథం): తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. దాదాపు 28 ఏళ్ల పాటు తెలుగు వార్తలను చదివి తెలుగు భాషకే వన్నె తెచ్చిన చిరస్మరణీయుడు శాంతిస్వరూప్. టెలీప్రాంప్టర్ లేని రోజుల్లో కేవలం స్క్రిప్టు పేపర్ల ఆధారంగా వార్తలు చదివిన శాంతిస్వరూప్ నేటి యువతకు ఎంతో ఆదర్శనీయుడు. శాంతి స్వరూప్ వార్తలు చదివితే అవి చదివినట్లు కాక చెబుతున్నట్లుగా ఉండేవి. అదీ న్యూస్ రంగంలో శాంతిస్వరూప్ ముద్ర. అలాంటి తెలుగుజాతి ముద్దుబిడ్డ శాంతి స్వరూప్ ఆత్మకు శాంతికలగాలని, ఆయన కుటుంబసభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## దిగ్భ్రాంతికి గురి చేసింది: లోకేష్

అమరావతి(చైతన్యరథం): తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ మృతి పట్ల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. దూరదర్శన్ అంటే వార్తలు.. వార్తలు అంటే శాంతి స్వరూప్.. అన్నంతగా తెలుగు వీక్షకులకు దగ్గరైన శాంతిస్వరూప్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. శాంతి స్వరూప్‌కి కన్నీటి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జగ్జీవన్‌కు చంద్రబాబు నివాళి

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్లలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.





## జగ్జీవన్‌ను స్ఫూర్తిగా తీసుకుందాం: లోకేష్

అమరావతి(చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిళులర్పిస్తున్నాను. దళితుల ఆశాజ్యోతి, కార్మిక పక్షపాతి బాబూజీని స్ఫూర్తిగా తీసుకుందాం. అణగారిన వర్గాలకు అండగా నిలుద్దామని పిలుపు ఇచ్చారు.

# అవినీతి పాలకులను గద్దె దించడమే జగ్జీవన్‌రామ్‌కు నివాళి

- టీడీపీ నేతల పిలుపు
- పార్టీ జాతీయ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు



అమరావతి(చైతన్యరథం): అవినీతి పాలకులను, నేరస్థులను గద్దెదించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే బాబూ జగ్జీవన్‌రామ్‌కు అసలైన నివాళులని తెలుగుదేశంపార్టీ నేతలు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ... పేదరికంలో జన్మించి అంచెలంచెలుగా అత్యున్నత స్థాయికి ఎదిగిన జగ్జీవన్‌రామ్ జీవితం నేటి యువతకు ఆదర్శమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతోపాటు సాంఘిక సంస్కరణల కోసం కృషిచేసిన నాయకుడు జగ్జీవన్‌రామ్ అన్నారు. సీనియర్ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర వ్యవసాయ శాఖామంత్రిగా హరిత విప్లవం కోసం బాబూ జగ్జీవన్‌రామ్ చేపట్టిన సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేశాయన్నారు. ఉపప్రధానమంత్రిగా, కేంద్ర మంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ నాయకులు పిల్లి మాణిక్యాలరావు, ఏవీ రమణ, పీటర్, కోదూరి అఖిల్, కిరణ్, హసన్‌బాషా, శంకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్‌గా కాదు.. శవాలతో వస్తున్న జగన్

- 2014లో తండ్రి, 2019లో బాబాయి శవంతో రాజకీయం
- ఇప్పుడు పింఛనర్లను వాడుకుని లబ్ధి పొందే కుట్ర
- జగన్ తప్పుడు ప్రచారంపై నిప్పులు చెరిగిన లోకేష్

ఉండవల్లి(చైతన్యరథం): ప్రతిఎన్నికకు సింగిల్‌గా వస్తానని చెబుతున్న జగన్.. శవాలతో వస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. 2014లో తండ్రి శవాన్ని వాడుకున్నారు, 2019లో బాబాయి శవాన్ని వాడుకున్నారు, ఇప్పుడు పింఛనర్ల శవాలను వాడుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉండవల్లి నివాసంలో గుంటూరు కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీమోహన్ సహా పలువురు ముఖ్యనేతలు లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ పసుపు కండువాలు కప్పి యువనేత పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి గొప్ప నటుడు. 2019లో బాబాయిని లేపేసాడు, ఇప్పుడు పెన్షన్ పేరుతో వృద్ధులను చంపేందుకు సిద్ధపడ్డాడు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించడంతో పాటు పెన్షన్, ఇతర సంక్షేమ కార్యక్రమాలను వాలంటీర్లతో ఇంటివద్దకే అందిస్తాం. చంద్రబాబునాయుడు 2014లో హామీ ఇవ్వకపోయినా పెన్షన్‌ను రూ.200నుంచి రూ.2వేలకు పెంచారు. జగన్ మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దు. జగన్ పాలనలో ఎన్నడూ లేనివిధంగా బీసీ సోదరులపై 26వేలకు పైగా అక్రమకేసులు నమోదు చేశారు. తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు అమర్‌నాథ్ గౌడ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి తగలబెట్టి దారుణంగా చంపేశారు. కూటమి ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తాం. అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకం పునరుద్ధరించి నాణ్యమైన పనిముట్లు అందజేస్తాం. గత టీడీపీ పాలనలో ఏనాడూ మైనార్టీలపై దాడులు జరగలేదు. రంజాన్ తోఫా, షాదీ ఖానాల నిర్మాణం, రంజాన్ సమయంలో మసీదుల మరమ్మతులకు నిధులు, దుల్హన్ పథకం, విదేశీ విద్య ద్వారా మైనార్టీలను ఆదుకున్నాం. మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. రాష్ట్ర అభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం. ఇప్పటికే రాష్ట్రంపై రూ.12లక్షల కోట్ల అప్పు ఉంది. రేపు రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం అవసరం. అందుకే ప్రజలంతా కూటమిని ఆశీర్వదించాల్సిందిగా కోరుతున్నామని లోకేష్ విజ్ఞప్తిచేశారు.



## నేడు పల్నాడులో చంద్రబాబు పర్యటన

**పెదకూరపాడు, సత్తెనపల్లిలో ప్రజాగళం సభలు**

అమరావతి(చైతన్యరథం):టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం పల్నాడు జిల్లా పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ప్రజాగళం సభల్లో పాల్గొంటారు. శుక్రవారం రాత్రి పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో బసచేసిన చంద్రబాబు శనివారం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్థానికంగా పార్టీ నాయకులతో సమావేశ మవుతారు. భోజన విరామం అనంతరం పాలకొల్లు నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 3గంటలకు పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు చేరుకుంటా రు. మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు క్రోసూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగే ప్రజాగళం సభలో చంద్రబాబు పాల్గొంటారు. అక్కడ నుండి రోడ్డుమార్గాన బయలుదేరి సత్తెనపల్లి చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7.30 వరకు సత్తెనపల్లి బస్టాండ్ సెంటర్‌లో జరిగే ప్రజాగళం సభలో పాల్గొంటారు. రాత్రికి సత్తెనపల్లిలోనే బసచేస్తారు.

చైతన్యరథం

# పింఛన్లు ఇవ్వటం చేతకాక చంద్రబాబుపై విషప్రచారం

## వైసీపీ ప్రభుత్వ పెద్దల తీరుపై మండిపడ్డ భువనేశ్వరి

- కార్యకర్తలే టీడీపీకి కొండంత అండ
- అడ్డొచ్చినవారిని తొక్కుకుంటూ సైకిల్ దూసుకెళ్లాలి
- చంద్రబాబు నేతృత్వంలో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి

నంద్యాల(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ పెద్దలు తమ వైఫల్యాలను చంద్రబాబుకు ఆపాదిస్తున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి మండిపడ్డారు. నంద్యాల నియోజకవర్గంలో నిజం గెలవాలి యాత్రలో భాగంగా నంద్యాల పట్టణం లోని 34, 13 వార్డుల్లో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన అనంతరం అక్కడ తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, ప్రజలను ఉద్దే శించి నారా భువనేశ్వరి మాట్లాడుతూ పింఛన్లు ఇవ్వ దం చేతకాక చంద్రబాబు పింఛన్లు నిలిపేశారని వైసీపీ నేతలు విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న వైసీపీ ప్రభు త్వాన్ని గద్దె దించితేనే ప్రజలు సుఖశాంతులతో ఉంటా రని స్పష్టం చేశారు. రాత్రింబవళ్లు కష్టపడే తత్వం ఉన్న చంద్రబాబుతో రాష్ట్ర ప్రజలు, పార్టీ నాయకులు, కార్య కర్తలు చేయి చేయి కలిపి టీడీపీ ప్రభుత్వాన్ని స్థాపించ డానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

### కార్యకర్తలుండగా భయమెందుకు?

నంద్యాల ప్రజలకు, టీడీపీ కార్యకర్తలకు, మహిళా శక్తికి పేరుపేరునా నమస్కారం. ముస్లిం సోదర, సోదరీ మణులు ఉపవాస దినాల్లో కూడా నాకోసం ఎండను సైతం లెక్కచేయకుండా వచ్చినందుకు హృదయపూర్వక నమస్కారం. మన పార్టీని ప్రారంభించింది అన్న ఎన్టీ ఆర్... పార్టీని ముందుకు నడిపించేది నారా చంద్ర బాబునాయుడు... ఈ పార్టీని భుజాన వేసుకుని మోస్తు న్నది పసుపు సైనికులు... వారికి నా వందనం. వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలు చేసిన త్యాగాలు మరువ లేనివి... త్యాగమూర్తులందరికీ నా కృతజ్ఞతలు, ధన్య వాదాలు. టీడీపీ కార్యకర్తలు, నాయకులను ఎన్ని విధా లుగా వేధించినా వెనక్కి తగ్గకుండా ముందుకు సాగు తున్న కార్యకర్తలందరికీ నా అభినందనలు. నేను నిజం గెలవాలి కార్యక్రమాన్ని చేపట్టే ముందు నా సన్నిహితు లు నన్ను వద్దు అన్నారు. వైసీపీ దుర్మార్గులు ఏమైనా చేస్తారేమో అని భయపడ్డారు. కానీ కార్యకర్తల అండతో చంద్రబాబు, లోకేష్ తిరుగుతున్నారు కదా... నాకేం అవుతుందిలే అని ధైర్యంగా ముందుకు వచ్చాను. నన్ను కాపాడుకునే మీరు ఉండగా నాకు భయం ఏంటి? ఎన్టీఆర్ పార్టీ పెట్టి, తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిల బెట్టేందుకు అహర్నిశలు శ్రమించారు. పేద ప్రజలకు ఆకలి అనేది తెలియకూడదనే ఉద్దేశంతో ఎన్టీఆర్ కిలో బియ్యం రూ.2కే ఇస్తే... చంద్రబాబు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. అన్న క్యాంటీన్లలో ఒక్క ఏడాదిలోనే 7.5కోట్ల మంది భోజనం చేశారు. ఇలాంటి అన్న క్యాంటీన్లను దుర్మార్గ వైసీపీ ప్రభుత్వం మూసేసి పేద వాళ్ల కడుపు కొట్టింది. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు అన్న క్యాంటీన్లు సొంతంగా నడుపుతూ పేదవారి ఆకలి తీరుస్తున్నారు. పేదవాళ్లకు అన్నం పెట్టే వాళ్లపై కూడా వైసీపీ మూకలు దాడులు చేస్తున్నారు. అయినా సరే టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిర్విరా మంగా అన్న క్యాంటీన్లు నడుపుతున్నారు. అన్న క్యాంట న్లు నడుపుతున్న ప్రతి ఒక్కరికీ భువనేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు.

### కంపెనీలను తరిమేస్తున్నారు

చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి అనేక కంపెనీలు, పెట్టుబడులు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరికేలా చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చా క ఏపీకి ఒక్క పెట్టుబడి కూడా రాలేదు...పైపెచ్చు రాష్ట్రంలోని కంపెనీలను కూడా తరిమేస్తున్నారు. దీంతో అవి పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయి. వైసీపీ రాక్షస



పాలనలో ఏపీని గంజాయి, డ్రగ్స్‌కు కేంద్రంగా మార్చా రు. ఇసుక మాఫియా, భూకబ్జాలతో వైసీపీ నాయకులు పేట్రేగిపోతున్నారు.

మహిళలకు గంజాయిని అలవాటు చేసి, ఆ మత్తులో ఉన్న మహిళలపై వైసీపీ దుర్మార్గులు అఘా యిత్యాలకు పాల్పడుతున్నారు. మహిళలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించాలి. మన ఇంటి బిడ్డకు ఇలా జరిగితే ఏమవుతుందో ముందుగా ఆలో చించి వైసీపీ దుర్మార్గాలపై తిరుగుబాటు చేయాలి. రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని వైసీపీ ప్రభుత్వం ఏరులై పారిస్తోంది. కల్తీ మద్యం తాగిన వారు అనారోగ్యానికి గురై చనిపోతున్నారు. మహిళల మాంగల్యాలు మంట గలుస్తున్నాయి. కుటుంబం ముందుకు నడవాలంటే తండ్రి ఉండాలి. కానీ ఆ తండ్రి కల్తీ మద్యం తాగి చనిపోతే ఆ కుటుంబం ఏమవుతుందో ప్రజలు ఆలో చించాలి. వైసీపీ నేతల తమ జేబులు నింపుకునేందుకు అమాయకులకు, పేదవారికి, డ్రగ్స్, గంజాయిని అల వాటు చేస్తున్నారని భువనేశ్వరి ధ్వజమెత్తారు.

### సూపర్ సిక్స్‌తో అందరికీ మేలు

వైసీపీ పాలనలో పేదవారికి పూట గడవడం అత్యంత కష్టంగా మారింది. అడ్డగోలుగా పన్నులు వేసి, పేద, మధ్యతరగతి ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారు. నిత్యావసరాల ధరలు పెంచి పేదవాడికి పట్టెడన్నం దొరక్కుండా చేస్తున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారు. నిరుద్యోగ యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేలు నిరు ద్యోగ భృతి అందిస్తారు. రైతులకు ప్రతిఏటా రూ.20 వేలు పెట్టుబడి సాయం చేస్తారు. 18 ఏళ్లు నిండిన మహిళకు ప్రతి నెల రూ.1,500 ఆర్థికసాయం. బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15,000 అందిస్తారు. ఇంట్లో ఎందరుంటే అందరికీ రూ. 15,000 చొప్పున ఇస్తారు. పేదవాళ్లకు సంవత్సరానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారు. మహిళలను తమ కాళ్లపై తాము నిలబడాలనే ఉద్దేశం తో చంద్రబాబు అనేక పథకాలు తెచ్చారు.. దానిలో భాగమే డ్వాక్రా సంఘాలు. అన్ని వర్గాలను ఆదుకు నేందుకు, వారిని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లేం దుకు చంద్రబాబు నిరంతరం శ్రమిస్తారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియో గించుకోవాలి. రాష్ట్ర యువత వచ్చే ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలి. టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ముందుకు రావాలి. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో పసుపు సైనికులంతా సైకిల్ స్పీడు పెంచాలి... సైకిల్‌కు అడ్డొచ్చిన దుర్మార్గులను తొక్కుకుంటూ ముందుకెళ్లాలి... ఎక్కడా వెనక్కి తిరిగి చూడొద్దు. టీడీపీ, జనసేన, బీజేపీ జెండాలు వేరు కావొచ్చు...కానీ మూడు పార్టీల అజెండా ఒక్కటే... ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావడమే. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం....ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి స్వాగతం పలుకుదామని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.







## మహానంది ఆలయంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు

శ్రీశైలం(చైతన్యరథం): శ్రీశైలం నియోజకవర్గం మహానందీశ్వరాలయంలో నారా భువనేశ్వరి శుక్ర వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భువనేశ్వరికి ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోని సూర్య లింగం, మంత్రలింగం, నందిలింగానికి భువనేశ్వరి ప్రత్యేక పూజలు చేశారు. కామేశ్వరి అమ్మవారి దేవా లయంలో పూజలు నిర్వహించిన అనంతరం రామాల యంలో రాముని దర్శనం చేసుకు న్నారు. రాముని దర్శనం అనంతరం గోపూజ నిర్వ హించారు. పూజల అనంతరం భువనేశ్వరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు.









# 33 మంది పింఛన్‌దారుల మృతికి కారణమైన సీఎస్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలి

## కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ

- పింఛన్ల పంపిణీలో వైఫల్యానికి సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలి
- ఇళ్లవద్దనే పంపిణీ చేసే వీలున్నా చేయలేదు
- వైసీపీకి రాజకీయ లబ్ధి కోసం వృద్ధులను ఎండల్లో తిప్పించారు
- ప్రజలను తప్పుదోవ పట్టించిన అధికారపార్టీ నేతలపైనా చర్యలు తీసుకోవాలి



అమరావతి (చైతన్యరథం): లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయటంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా 33మంది పింఛన్‌దారులు చనిపోయారని, ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ)కు శుక్రవారం చంద్రబాబు లేఖ రాశారు. అధికార వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)పై వెంటనే చర్యలు తీసుకోవాలని లేఖలో చంద్రబాబు కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించుకుని లబ్ధిదారులకు పథకాలు అందించాలని కేంద్ర ఎన్నికల సంఘం చేసిన సూచనను రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనలకు విరుద్ధంగా గ్రామ సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీ చేపట్టాలని సెర్ప్ సీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. దీని వల్ల తలెత్తే ఇబ్బందులను తెలుపుతూ లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని నేను స్వయంగా కోరాను. గ్రామ/వార్డు సచివాలయాల్లో 1,34,694 మంది ఉద్యోగులు అందుబాటులో ఉన్న దృష్ట్యా వారి ద్వారా ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయవచ్చు. అయితే టీడీపీని దోషిగా చేసి రాజకీయంగా లబ్ధి పొందేందుకు 40 డిగ్రీల ఎండలో పింఛన్ లబ్ధిదారులైన వృద్ధులు, వికలాంగులను సచివాలయాలకు పిలిపించారు. సచివాలయాల వద్ద షామియానాలు, తాగునీరు, తదితర సౌకర్యాలు కూడా కల్పించలేదు. సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీకి వచ్చే లబ్ధిదారుల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సర్క్యులర్ ఇచ్చినప్పటికీ సచివాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. దీని ఫలితంగా దాదాపు 60లక్షల మంది పింఛనుదారులు తీవ్రమైన ఎండలో సచివాలయాలకు వెళ్లి ఇబ్బందులు పడ్డారు. సచివాలయాల వద్ద నగదు అందుబాటులో లేకపోవడంతో చాలా మంది పింఛనుదారులు పదేపదే తిరగాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే 33 మంది పింఛనుదారులు వడదెబ్బకు గురై మరణించారు. ఇంటికి వెళ్లి పించన్ అందించి ఉంటే 33మంది వృద్ధుల ప్రాణాలు పోయేవి కావు. అనారోగ్యంతో ఉన్న వారికి ఇంటివద్దకు వెళ్లి పెన్షన్ ఇవ్వాలని సూచనలు ఉన్నప్పటికీ....ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదు. ఇదంతా కుట్రపూరితంగానే జరిగింది. పింఛన్ల పంపిణీ వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. పింఛనుదారులకు సకాలంలో నిధులు, సరైన సౌకర్యాలు అందించనందుకు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఇక నుంచి గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛను అందించేలా ఆదేశాలు ఇవ్వాలి. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించి, 33 మంది మరణానికి కారణమైన అధికార పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలి. పింఛన్ల పంపిణీ విషయంలో తెలుగుదేశం పార్టీపై వైసీపీ చేసిన విష ప్రచారంపైనా చర్యలు తీసుకోవాలని సీఈసీని చంద్రబాబు కోరారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ఆర్ఐల పాత్ర కీలకం

- ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని... వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి
- జూమ్ కాల్‌లో టీడీపీ యువనేత నారా లోకేష్ పిలుపు
- మాతృభూమి పరిరక్షణకు ఎన్ఆర్ఐల కృషి అభినందనీయమని కితాబు

అమరావతి (చైతన్యరథం): మరికొద్ది రోజుల్లో ఏపీలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రవాసాంధ్రులు స్వచ్ఛందంగా మాతృభూమికి తరలివచ్చి ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. భారత కాలమానం ప్రకారం ఈ నెల 4వ తేదీ రాత్రి 8 గంటల నుంచి 9.30 మధ్య సమయంలో గల్ఫ్, నార్త్ అమెరికా, యూరప్, ఆసియా పసిఫిక్ (అప్సా), ఆఫ్రికా దేశాలలోని సుమారు 1,000 మంది తెలుగు ఎన్ఆర్ఐలతో జూమ్‌కాల్‌లో పాల్గొని లోకేష్ చర్చించారు. ఇన్‌ఫ్లుయెన్సర్ కాలింగ్ (పార్టీ ప్రభావితులు) ద్వారా పార్టీకి సేవలు అందిస్తున్న పలువురు ఎన్ఆర్ఐలను లోకేష్ ఈ సందర్భంగా అభినందించారు. వారి ద్వారా క్షేత్రస్థాయి పార్టీ స్థితిగతులు, ఎన్నికల వేళ పార్టీకి కలిసొచ్చే సానుకూల, ప్రతికూల అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవికుమార్, గల్ఫ్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా పలువురు ఎన్ఆర్ఐలు తమ అభిప్రాయాలను నేరుగా లోకేష్‌తో పంచుకున్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై చర్చించిన ప్రవాసాంధ్రులు... గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై ఆందోళన వ్యక్తం చేశారు. 2014 మాదిరి కూటమి భారీ విజయం సాధించాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని లోకేష్‌కు వారు హామీ ఇచ్చారు.

ఉద్యోగ, వ్యాపారరీత్యా అనేక మంది తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా స్థిరపడ్డారని వారంతా అవకాశం వచ్చినప్పుడల్లా మాతృభూమి కోసం తమవంతుగా సహాయసహకారాలు అందించడం అభినందనీయమని నారా లోకేష్ పేర్కొన్నారు. మాతృ రాష్ట్రానికి దూరంగా ఉన్నప్పటికీ టీడీపీపై ఉన్న అభిమానంతో పలువురు ఎన్ఆర్ఐలు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేయడం సంతోషకరమన్నారు. రాబోయే 40 రోజులు పార్టీకి ఎంతో కీలకమని, వైసీపీ వలన ఆంధ్ర రాష్ట్రం చాలా నష్టపోయిందని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని అన్నారు. ఎన్ఆర్ఐల సంక్షేమం కోసం గతంలో ఏపీఎన్ఆర్టీని స్థాపించి దానిద్వారా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మరిన్ని సేవలు అందిస్తామని, పార్టీకి సంబంధించిన ఏ సమాచారమైన నేరుగా తన వాట్సప్ నెంబర్‌కు అందించాలని లోకేష్ కోరారు.

### రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి

"జగన్ పేరు చెబితే గుర్తుకువచ్చేవి అరాచకం, అవినీతి, అధర్మం, అన్యాయాలు, విధ్వంసాలు, జగన్ మార్క్ కోడికత్తి, బాబాయి గొడ్డలిపోటు. ఆయన పేరు చెబితే ఇంకా చాలా విషయాలు గుర్తుకువస్తున్నాయి. శవాల డోర్ డెలివరీలు, కేసులు, అరెస్ట్‌లు, అక్రమ నిర్బంధాలు, అణచివేతలు, వినాశనం గుర్తుకువస్తాయి. విశ్వసనీయత, విలువలు, వంచన గురించి జగన్ రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పెత్తందారులకు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధం అని ఫ్యూడల్ భావజాల లక్షణాలను పుణికి పుచ్చుకున్న ముఖ్యమంత్రి అనడం కొంచెం ఎబ్బెట్టుగా ఉంది. జగన్‌రెడ్డి మంత్రివర్గంలో అంటరానితనం, అగ్రకుల అహంకారం స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ముసుగులో రాచరికం రాజ్యమేలుతోంది. రాష్ట్రంలో పాలన చేతగాక, జనం దృష్టి మరల్చడానికి, విభజించి పాలించడానికి శ్రీకారం చుట్టారు. మొన్నటి వరకు మూడు రాజధానుల నాటకాన్ని నడిపి కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా రాజకీయ లబ్ధికి చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇవ్వలేదు. ఇప్పుడు పేదలు, పెత్తందార్లు అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. నిజంగా పేదలపై అంత ప్రేమ ఉంటే తండ్రి అధికారాన్ని, తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని క్విడ్ -ప్రోకో లతో పోగేసుకొన్న సంపదలో ఒక్క శాతమైనా పేదలకు పంచగలరా? వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి పోయింది. బీహార్ కంటే ఘోరంగా ఏపీ తయారైంది. ప్రశ్నిస్తున్న వారిపై దాడులకు తెగబడడమే కాకుండా... అక్రమ కేసులతో వేధిస్తున్నారు. సంక్షేమం పేరుతో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.100 లాగేస్తున్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, చెత్తపై పన్ను, మరుగుదొడ్డిపై పన్నులు వేసి ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నారు. దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోంది. గడిచిన 75 ఏళ్లలో 16 మంది ముఖ్యమంత్రులు చేసిన అప్పు రూ.3 లక్షల కోట్లు అయితే... ఐదేళ్లలో ఒక్క వైసీపీ ప్రభుత్వంలో జగన్‌రెడ్డి చేసిన అప్పు రూ.10 లక్షల కోట్లు... ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా రూ.2.50 లక్షల కోట్లు సంక్షేమానికి ఖర్చు చేసినట్లు జగన్ చెబుతున్నారు. మరి మిగిలిన రూ.7.50 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి పోయాయి? ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ఇలా పంచభూతాలన్నీ సైతం వదలకుండా దోచుకుంటున్నారు. వచ్చే ఎన్నికలు ఏపీకి ఎంతో కీలకం. ఈ ఎన్నికల్లో ప్రవాసాంధ్రులు రాష్ట్రానికి తరలివచ్చి రాష్ట్రంలోని స్థితిగతులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. టీడీపీ కూటమి విజయానికి కృషి చేయాలని లోకేష్ పిలుపునిచ్చారు.



# రాజధాని లేని రాష్ట్రంగా చేశారు

## వైసీపీ ప్రభుత్వంపై భువనమ్మ మండిపాటు

- చంద్రబాబును తిరిగి సీఎం చేసుకుందాం
- భవిష్యత్‌కు బంగారుబాటలు వేసుకుందాం

శ్రీశైలం(చైతన్యరథం): ఒక కుటుంబానికి బాధ్యత గల తండ్రి ఎంత ముఖ్యమో రాష్ట్రానికి మంచి నాయకుడు అంత అవసరమని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. రాష్ట్ర పురోభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే కష్టజీవి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకుందామన్నారు. శ్రీశైలం నియోజకవర్గం, బండి ఆత్మకూరు మండలం, నారాయణపురం గ్రామంలో పార్టీకార్యకర్తలు కేశినేని వెంకటేశ్వర్లు, కందుకూరి నరసింహాచారి కుటుంబాలను పరామర్శించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి భువనమ్మ మాట్లాడుతూ చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో అమరావతి రైతులు రాజధాని నిర్మాణం కోసం 33వేల ఎకరాల భూమిని త్యాగం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను అపహాస్యం చేసింది. మూడు రాజధానుల పేరుతో అమరావతి నిర్మాణాన్ని కుప్పకూల్చింది. అడ్డుకున్న రైతులను పోలీసులతో కొట్టించి, దళిత రైతుల చేతులకు బేడీలు వేయించి జైళ్లకు పంపి, మహిళా రైతులను కొట్టి ఈడ్చి పారేశారు. మూడు రాజధానులు కడతామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని నిలబెట్టింది. ఏపీ ప్రజలు రాజధాని ఏదో చెప్పుకోలేని





దుస్థితిని తీసుకొచ్చిందని భువనేశ్వరి దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తిచేస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం పనులను నిలిపివేసింది. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు అన్న ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టును నిర్మించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును నిర్వహించడంలో విఫలమయ్యిందని భువనేశ్వరి విమర్శించారు.

### చంద్రబాబు ఆలోచన మొత్తం ప్రజల గురించే

చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో 53 రోజులు మహిళలు రోడ్డు మీదకొచ్చి నిలబడి పోరాడారు. దీనికి కారణం చంద్రబాబు మహిళాపక్షపాతి కావడమే. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు కార్యకర్తలు, రాష్ట్ర ప్రజల గురించే తప్పా, కుటుంబం గురించి కానీ, తన గురించి కానీ ఆలోచించలేదు. ఎందుకంటే రాష్ట్ర ప్రజలతో ఆయనకున్న అనుబంధం విడదీయలేనిది. నారాయణ అనే టీడీపీ కార్యకర్త చంద్రబాబుకు సంఘీభావం తెలిపేందుకు కాలినడకన శ్రీశైలం నుండి రాజమండ్రికి బయలుదేరితే మార్గమధ్యంలో వైసీపీ కార్యకర్తలు ఆయనపై దాడి చేశారు. ఇలా అనేక మందిని వైసీపీ గూండాలు అడ్డుకోవాలని చూసినా వాళ్ల వల్ల కాలేదు. ఎందుకంటే టీడీపీని ముందుకు నడిపించేది కార్యకర్తలే కాబట్టి. ఈ అభిమానాన్ని వచ్చే ఎన్నికల్లో కూడా చూపించి ఎన్డీఏ కూటమిని గెలిపించి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని భువనమ్మ పిలుపు ఇచ్చారు.

# కష్టాల్లో తోడుగా ఉంటాం

- అధైర్యం వద్దని కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గాల్లో నిజం గెలవాలి
- ఐదు కుటుంబాలకు భువనమ్మ పరామర్శ

నంద్యాల, శ్రీశైలం(చైతన్యరథం): పార్టీ అంటే ప్రాణం పెట్టే కార్యకర్తలుండటం తెలుగుదేశం పార్టీ అదృష్టమని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కార్యకర్తల కుటుంబాలను కష్టకాలంలో ఆదుకోవటం తమ కర్తవ్యమన్నారు. కార్యకర్తలు ఏ విధంగా పార్టీని కాపాడుకుంటున్నారో.. అదే విధంగా వారి కుటుంబాలకు తాము అండగా ఉంటామని భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం పత్రాలు అందచేసేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గాల్లో ఐదుగురు కార్యకర్తల కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. మృతి చెందిన కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనను చూసి భావోద్వేగానికి గురైన కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

నంద్యాల పట్టణం, వెంకటాచలం కాలనీ, 34వ వార్డులో గత ఏడాది సెప్టెంబర్ 13న మృతి చెందిన అబ్దుల్ రహీమ్ (58), నంద్యాల పట్టణం, 13వ వార్డులో గత ఏడాది సెప్టెంబర్ 20న మృతిచెందిన గురువరాజు (37), శ్రీశైలం నియోజకవర్గం, మహానంది మండలం, బుక్కపురం గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 13న మృతి చెందిన నల్లబోతుల చిన్నమద్దిలేటి (62), శ్రీశైలం నియోజకవర్గం, బండి ఆత్మకూరు మండలం, నారాయణపురం గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 12న మృతి చెందిన కందుకూరి నరసింహాచారి (39), అదే గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 1వ తేదీన మృతి చెందిన కశినేని వెంకటేశ్వర్లు (67) కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు.











### నిజం గెలవాలి 06-04-2024 షెడ్యూల్

ఉదయం 10:00 - నంద్యాల పట్టణం, ఎస్.ఎన్.ఫంక్షన్ హాల్ నుండి పర్యటన ప్రారంభం.

10:00 - ఎస్.ఎన్.ఫంక్షన్ హాల్ వద్ద ముస్లిం మైనారిటీలతో భువనేశ్వరి మాటామంతి కార్యక్రమం.

మధ్యాహ్నం 12:40 - పాణ్యం నియోజకవర్గం, కల్లూరు టౌన్, వెనకబడిన తరగతుల కాలనీ, 37వ వార్డులో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

2:55 -నందికొట్కూరు నియోజకవర్గం, మిడ్తూరు మండలం, నాగులాటి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

సాయంత్రం 4:30 - కర్నూలు విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణం.

## గుంటూరు నగరంలో

# వైసీపీకి భారీ షాక్!

- 2వేల మందితో టీడీపీలో చేరిన తాడిశెట్టి మురళి
- కండువాకప్పి ఆహ్వానించిన యువనేత లోకేష్

ఉండవల్లి (చైతన్యరథం): రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అందరూ కలసిరావాలన్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపునకు అనూహ్య స్పందన లభిస్తోంది. అధినేత పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు టీడీపీలో చేరుతున్నారు. తాజాగా వైసీపీకి చెందిన ప్రముఖ బీసీ నాయకుడు, గుంటూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ మోహన్ 2వేలమంది అనుచరులతో శుక్రవారం టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... బీసీలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకున్న పార్టీ తెలుగుదేశం అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబునాయుడు బీసీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉపకులాల వారీగా సాయం అందజేశారు. ఆదరణ పథకం కింద రూ.962 కోట్లతో నాణ్యమైన పనిముట్లు అందజేశాం. జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీలకు ప్రత్యేక హామీలు ఇచ్చాం. 50ఏళ్లు నిండిన బీసీ సోదరులకు పెన్షన్, పెళ్లికానుక ద్వారా రూ.లక్ష సాయం, ఉపకులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి నిధులు కేటాయిస్తాం. మాజీ ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకట్రావు సోదరుడైన మురళి టుబాకో బోర్డు వైస్ చైర్మన్ గా, టీటీడీ సలహా మండలి సభ్యుడిగా, గుంటూరు జిల్లా ధార్మిక మండలి చైర్మన్‌గా వివిధ హెూదాల్లో పనిచేశారు. అలాంటి నాయకుడు వేలాదిమంది అనుచరులతు కలిసి టీడీపీలో చేరటం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా తాడిశెట్టి మురళి మాట్లాడుతూ... టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని గెలిపించేందుకు అందరం కష్టపడి పనిచేస్తామన్నారు. వైసీపీకి, జగన్ కి బుద్ధి చెప్పాలంటే వారిని సింగిల్ డిజిట్ కే పరిమితం చేయాలన్నారు. అరాచకం సృష్టించి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. వారి కుట్రలను ఎదుర్కొనేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం. ప్రతి ఒక్కరు సైనికుడిలా కూటమి విజయానికి కృషిచేస్తామని మురళి అన్నారు.



### మురళి ఆధ్వర్యాన పార్టీలో చేరిన ప్రముఖులు

పార్టీలో చేరిన ప్రముఖుల్లో మురళీ సతీమణి తాడిశెట్టి అమల, మాజీ జడ్పీటీసీ భూపతి శ్రీనివాసరావు, జయరామ్ నాయుడు, మల్లిబోయిన ఆవల్లి (52వ డివిజన్ కార్పొరేటర్), మాజీ కార్పొరేటర్లు అడపా కాశీవిశ్వనాథం, సంబరాల వాసు, వంజరపు రత్నకుమారి, రేఖా ఉమామహేశ్వరి, ఇంకొల్లు శంకర్ రావు, రెడ్డిపాలెం సర్పంచ్ బుజ్జి (రెడ్డిపాలెం), మాజీ సర్పంచ్ లు యర్రంశెట్టి వేణుగోపాల్, చింతా సుబ్బారావు, ఎలిమినేటి వెంకటేశ్వర్లు, మోడావత్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీలు మల్లంపాటి శేషగిరిరావు, వేల్పూరి వెంకటస్వామి, వైసీపీ రాష్ట్ర నాయకులు చంగలశెట్టి సత్యనారాయణ, చింతల దేవి, సుబ్బారావు (రెడ్డిపాలెం), బీసీ నాయకులు, విన్నకోట శంకర్, విన్నకోట మధు, కొండబోయిన శ్రీనివాసరావు, ఎస్టీ నాయకుడు పరసా కోటేశ్వరరావు, మార్కెట్ యార్డు డైరక్టర్ తాళ్ల నాగరాజు, ప్రముఖ నాయకులు ఈదర సాయిప్రసాద్ చౌదరి, ఐలా శ్రీనివాసరావు (పాతగుంటూరు), మంగళగిరి చేనేత నాయకులు కానుగుల రవి, కాపు నాయకుడు నామాల శశిధర్, ఆర్యవైశ్య ప్రముఖులు వెచ్చా కృష్ణమూర్తి, నగర నాయకులు రెడ్డి వీరస్వామి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ టీడీపీ ఇన్చార్జి కోవెలమూడి నాని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్లా మాధవి, గుంటూరు తూర్పు టీడీపీ అభ్యర్థి నజీర్ అహమ్మద్, ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, గుంటూరు పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, జోన్-3 మీడియా కో ఆర్డినేటర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.







## లోకేష్ సమక్షంలో టీడీపీలోకి అనంతపురం నేతలు!

### - రాష్ట్రం కోసం కలిసి వచ్చేవారందరికీ యువనేత ఆహ్వానం

ఉండవల్లి (చైతన్యరథం): అనంతపురానికి చెందిన పలువురు వైసీపీ ముఖ్య నేతలు యువనేత నారా లోకేష్ సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. పార్టీలోకి చేరిన నాయకులకు లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించి చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడానికి వచ్చే వారందరికీ పార్టీ తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ అన్నారు. జగన్ విధ్వంసక పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. పార్టీలో చేరిన నేతలు అనంతపురంలో పార్టీ అభ్యర్థి విజయానికి కృషిచేయాలని, అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో అనంతపురం నగర వైసీపీ మాజీ అధ్యక్షుడు జయరాం నాయుడు, అనంతపురం రూరల్ మాజీ ఎంపీపీ హేమలత, అనంతపురం రూరల్ సర్పంచ్ ఉదయ్, ఎంపీటీసీ జ్యోతి, 12వ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్, 23వ డివిజన్ కార్పొరేటర్ హరిత, మార్కెట్ యార్డు డైరక్టర్ గోవిందు, అనంతపురం రూరల్ నాయకులు శ్రీరాములు, సుధాకర్, నారాయణ స్వామి, షేక్ షావలి, రమణ, లక్ష్మీదేవి, జయ బూన్ బీ, ఫిరోజ్, మల్ రాయుడు, పల్లవి, నాయుడు, శశాంక్ రాహుల్, రామ్మోహన్, చంద్ర, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.



# మా అభ్యర్థులపై ఉన్న కేసుల వివరాలు తెలపండి

## డీజీపీకి టీడీపీ నేతల వినతి

- రెండు సంవత్సరాల అనంతరం డీజీపీ ని కలవగలిగాం
- కోడ్ వచ్చినా తీరు మారని పోలీసులు
- టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య వ్యాఖ్యలు



విజయవాడ(చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలవ బోతున్న అభ్యర్థులపై రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు తెలియజేయాలని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని టీడీపీ నేతలు కోరారు. ఈ మేరకు డీజీపీకి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు,టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి అఖిల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బందారు వంశీ వినతిపత్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన సమేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ రెండు సంవత్సరాల తర్వాత డీజీపీని కలవగలిగా మన్నారు. మాకు అపాయింట్మెంట్ ఇవ్వరులే అనుకుం టూనే ఒక ముఖ్యమైన విషయంపై ఫిర్యాదు చేయాలని కోరగానే కలిసేందుకు అనుమతి వచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులపై రాష్ట్రంలో ఎక్కడెక్కడ కేసులు ఉన్నాయో వాటివివరాలు ఇవ్వాలని డీజీపీని కోరాం. ఈ విషయంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు చాలా రోజుల క్రితమే డీజీపీకి లేఖ రాశారు. ఆ సమాచారం కోసం జిల్లాల ఎస్పీలను ఆశ్రయించాలని డీజీపీ బదులిచ్చారు. ఈ నెల 18వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాబోతుంది. నామినేషన్లలో అభ్యర్థిపై ఉన్న కేసుల వివరాలు తెలియపరచాలి. ఒక్కో జిల్లా ఎస్పీ నుంచి కేసుల వివరాలు సేకరించడం కష్టం. ఏ స్టేషన్‌లో ఏ కేసు నమోదైనా స్టేట్ క్రైమ్ రికార్డ్ బ్యూరోలో వివరాలు నమోదవుతాయి. దాని ద్వారా మాకు కేసుల వివరాలు తెలియపరచాలని డీజీపీని కోరాము. వీలైనంత త్వరలో వివరాలు ఇస్తామంటూ డీజీపీ సానుకూలంగా స్పందిం చారని వర్ల తెలిపారు.

### అధికారపార్టీకి అనుకూలంగానే..

ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ ఎక్కువశాతం పోలీసు అధికారులు ఇంకా పక్షపాతం చూపిస్తూ అధికార పార్టీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నారు. నందిగామ లో టీడీపీ కార్యకర్తపై హత్యాయత్నం చేస్తే నిందితుడిపై హత్యాయత్నం కేసు పెట్టకుండా చిన్న కేసు పెట్టి వది లేశారు. అక్కడున్న ఎమ్మెల్యే కూడా మా కార్యకర్తను చంపాలంటూ నిందితులను ప్రోత్సహించాడు. అయినా అక్కడున్న పోలీసు అధికారులు ఇవేమి పట్టించుకో లేదు. 2021లో మా జాతీయ కార్యాలయంపై దాడి జరిగితే ఇంతవరకు ఒక్కర్ని కూడా అరెస్ట్ చేయలేదనే విషయమై డీజీపీని ప్రశ్నించాం. ఎన్నికల కోడ్ అమలు లో ఉంది. ఇప్పుడైనా పక్షపాత వైఖరిని వదిలేసేలా పోలీసు అధికారులను హెచ్చరించాలని డీజీపీని కోరాం. ఎన్నికల ప్రక్రియలో అన్ని పార్టీలకు సమాన మైన అవకాశాలు కల్పించాలి. కానీ కొంతమంది అధి కారులు వైసీపీకి మద్దతుగా వ్యవహరిస్తున్నారు. అలా చేస్తున్న ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను ఎన్నికల కమిషన్ గుర్తించి బదిలీ చేసింది. రానున్న రోజుల్లో పెద్ద తలకాయలు కూడా బదిలీ కాబోతున్నాయి. శాంతిభద్రతలు సజావుగా సాగి ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడాలని కూడా డీజీపీని కోరామని వర్ల తెలిపారు.

### ముఖ్యమంత్రికి నోటీసులివ్వాలి...

ముఖ్యమంత్రికి మీరెందుకు నోటీసులు ఇవ్వలేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో)ని ప్రశ్నిం చాం. చంద్రబాబు ఎక్కడా అమర్యాదకరంగా మాట్లాడ కపోయినా చంద్రబాబుకు ఈసీ నోటీసులిచ్చింది. ఈసీ నోటీసులకు మేము సమాధానం చెబుతాం. కానీ జగన్ రెడ్డి అసభ్యకరంగా, అమర్యాదకరంగా మాట్లాడుతున్నా డని ఆధారాలతో సహా ఈసీకి ఫిర్యాదు చేసినా జగన్ రెడ్డికి నోటీసులు ఇవ్వలేదు. మా అభ్యర్థనలను విన్న సీఈవో స్క్రీనింగ్ కమిటీకి పంపించి తప్పకుండా చర్య లు తీసుకుంటామని హామీ ఇచ్చారని వర్ల తెలిపారు.

### పోలీసుల తీరు మారాలి: దేవినేని

అనంతరం దేవినేని ఉమా మాట్లాడుతూ... పోలీసులు పక్షపాత వైఖరిని విడనాడాలన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పోలీసుల సమక్షంలోనే అధికార పార్టీ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాస్ ఓటర్లకు తాయిలాలు పంచుతున్నా పోలీసులు చోద్యం చూశారన్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ తన స్థాయి మరిచి టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావును అసభ్య పదజాలంతో దూషించినందుకు ఎన్నికల కమిషన్ వెంటనే అతనికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న పోలీసు అధికారులు వారి పంథా మార్చుకొని ఎన్నికల్లో నిష్పక్షపాతంగా పని చేయాని కోరారు. రాష్ట్రంలో అధికారగణంలో ఉన్న పెద్ద తలకాయలపై కూడా త్వరలోనే బదిలీ వేటు తప్పదని దేవినేని ఉమా హెచ్చరించారు.

# ప్రచారంలో 'కోడ్' ఉల్లంఘిస్తున్న జగన్‌రెడ్డి



- చంద్రబాబుపై అసభ్య దూషణలు
- తగిన చర్యలు తీసుకోవాలి
- సీఈసీకి టీడీపీ నేత వర్ల రామయ్య లేఖ

అమరావతి (చైతన్యరథం): ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్(సీఈసీ)కు లేఖ రాశారు. ఎన్నికల ప్రచారంలో జగన్ రెడ్డి ఎన్నికల చట్టం పరిమితులను దాటి ప్రసంగిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుపై అమర్యాదకర, అసభ్య పదజాలాలతో దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలను ప్రలోభ పెట్టేందుకు చంద్రబాబుపై నిరాధార నిందలు మోపుతున్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్, టీడీపీ చెప్పినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదు. రాజకీయ మైలేజీని పొందేందుకు వృద్ధులైన పింఛన్‌దారులను మండుటెండల్లో సచివాలయాల వద్ద నిరీక్షించేలా వైకాపా ప్రభుత్వం చేసింది. పెన్షన్ దారులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నాయకుడిని హంతకుడు, దెయ్యం అని ఓ సీఎం అనడం ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటు. ఎన్నికల చట్టం, IPC ప్రకారం జగన్‌రెడ్డి చేసిన దుష్ప్రచారానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సీఈసీని వర్ల రామయ్య కోరారు.

## టీడీపీ లీగల్‌సెల్‌లో కొత్త నియామకాలు

అమరావతి (చైతన్యరథం): విశాఖ దక్షిణ నియోజకవర్గానికి చెందిన ఐత్తి రాజశేఖర్‌ను విశాఖపట్నం పార్లమెంటు టీడీపీ లీగల్‌సెల్ అధ్యక్షుడిగా నియమించారు. అదే విధంగా విశాఖ తూర్పు నియోజకవర్గానికి చెందిన మానం శోభన్‌బాబును టీడీపీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పోసానికి తెలిసింది జగన్‌కు చిడతలు వాయించడమే

- శవరాజకీయాలకు పేటెంట్ జగన్‌రెడ్డిదే
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్ విమర్శలు

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి లాంటి నీచ నాయకుడు అధికారంలో ఉంటే పోసాని మురళీకృష్ణ లాంటి నీతిమాలిన వ్యక్తులు మొరుగుతూనే ఉంటారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్ మండిపడ్డారు. వాలంటీర్లకు టీడీపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదు.. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిని మాత్రం అడ్డుకున్నాం.. జగన్‌రెడ్డి రాజకీయ లబ్ధి కోసం అవ్వాతాతల శవాలతో ఓట్లు రాబట్టుకునే నీచపు చర్య లకు ఒడిగట్టారని ఒక ప్రకటనలో సూర్యప్రకాష్ ధ్వజమెత్తారు.

వైఎస్ శవంతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పుట్టింది, బాబాయ్ శవంతోనే జగన్ సీఎం అయ్యారు. ఇప్పుడు అవ్వాతాతల శవాలతోనే మళ్లీ అధికారంలోకి రావాలని కుట్రలు పన్నుతున్నారు. ఫించన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13వేల కోట్లు మార్చి 16-30 మధ్య 15 రోజుల్లోనే ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు జగన్‌రెడ్డి దోచిపెట్టారు. సచివాల య సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఇంటి వద్దే పింఛ న్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కార ణం గానీ ఎన్నికల కమిషన్, టీడీపీ కాదు. నాడు వివే కానందరెడ్డిని గొడ్డలితో చంపించి దానిని చంద్రబాబుకి అంటగట్టి జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేయించాడు. నేడు కావాలనే పింఛన్ల పంపిణీ ఆలస్యం చేయిస్తూ దానిని టీడీపీకి అంటగట్టి దుష్ప్రచారం చేయిస్తున్నారు. ఈ కుట్రను ప్రజలు తిప్పికొట్టాలని సూర్యప్రకాష్ పిలుపు ఇచ్చారు.

### చేతకాక దుష్ప్రచారం

ఏప్రిల్ 1వ తేదీ నుంచే ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదు? ఖజానాలో నిధులు లేకనే కదా? 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధపాతిపదికన



పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేయించే అవకాశం ఉన్నా అలా చేయించలేదు. చంద్రబాబు సీఎం కాగానే ఇంటి వద్దకే నెలకు రూ. 4,000 పింఛన్ అందిస్తారు. గతంలో రూ.200 ఉన్న పింఛన్ రూ.2000 చేసింది కూడా చంద్రబాబే. ఈ మోసాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌పైనా, నిమ్మగడ్డ రమేష్ కుమార్‌పైన, టీడీపీపైన దుష్ప్రచారం చేయిస్తున్నారని సూర్యప్రకాష్ విమర్శించారు.

కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెడు తూ రాజకీయ లబ్ధి పొందిన వ్యక్తి జగన్‌రెడ్డి. రాష్ట్రాన్ని 5 ఏళ్ల పాలనలో 30ఏళ్ల వెనక్కి నెట్టిన పులకేసి జగన్ కు పోసుకోలు పోసాని వత్తాసు పలుకుతున్నారు.పాలన చేతగాని జగన్ లాంటి సీఎంలకు పోసాని లాంటి భజ నగాళ్లు తప్పని సరిగా ఉండాల్సిందే. స్టేట్ ఫిల్మ్ అండ్ థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత కనీసం ఒక్కసారైనా ఆ విభాగాన్ని పోసాని పట్టించుకోలేదు. జగన్‌రెడ్డికి చిడత లు వాయించేందుకు రావడం తప్పా పోసానికేమీ చేత కాదని అందరికీ తెలిసిపోయిందని సూర్యప్రకాష్ ఎద్దేవా చేశారు.

చైతన్యరథం

## టూకీగా..

### వైసీపీకి ఎమ్మెల్సీ ఇక్బాల్ రాజీనామా

**- ఎమ్మెల్సీ పదవికి కూడా**

అనంతపురం: అధికార వైసీపీలో నేతల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజాగా వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి షేక్ మహ్మద్ ఇక్బాల్ రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఆయన లేఖ రాశారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మండలి చైర్మన్‌కు సైతం మహమ్మద్ ఇక్బాల్ రాజీనామా లేఖను ఫ్యాక్స్‌తో పాటు ఈ మెయిల్ లోనూ పంపించారు. 2027 మార్చి వరకు తనకు ఎమ్మెల్సీ పదవి ఉన్నప్పటికీ.. వ్యక్తిగత కారణాలతోనే ఈ పదవికీ రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని శాసనమండలి చైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. ఆయన వారం రోజుల్లో టీడీపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో ఆయన కండువా కప్పుకోనున్నారు. పోలీస్ ఉన్నతాధికారి అయిన ఇక్బాల్.. పదవి విరమణ అనంతరం వైసీపీలో చేరారు.

### అవినాష్‌ను ఓడించాలి: సునీత

కడప: వైఎస్ షర్మిలను ఎంపీ చేయాలని తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి ఎంతగానో తాపత్రయపడ్డారని ఆయన కుమార్తె సునీత అన్నారు. రాజకీయాల కోసమే తన తండ్రిని క్రూరంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేయించిన వాళ్లే మళ్లీ ఎంపీ బరిలో ఉన్నారని మండిపడ్డారు. కడపలో తన తండ్రిని చంపిన వాళ్లకు, షర్మిలకు మధ్య పోటీ జరుగుతోందన్నారు. శుక్రవారం కడప జిల్లా కాశినాయన మండలం వరికుంట్లలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన బస్సు యాత్రలో సునీత మాట్లాడుతూ... 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉంటే దీన్ని సహించేవారా? పదవుల కోసం తమ్ముణ్ని చంపితే చూసి తట్టుకోనేవారా? కడప ఎంపీగా షర్మిలను దీవించి అవినాశ్ రెడ్డిని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### నరసరావుపేట వైసీపీలో వర్గ విభేదాలు

పల్నాడు: ఎన్నికలవేళ నరసరావుపేట వైసీపీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. నియోజకవర్గ పరిధిలోని రెడ్డిపాలెం సర్పంచ్ అంజయ్య కుటుంబంపై పార్టీలోని ప్రత్యర్థి వర్గీయులు కర్రలు, రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. గజ్జల బ్రహ్మారెడ్డి వర్గం ఈ దాడి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

### జగ్జీవన్‌రామ్ జయంతిని విస్మరించిన ఏపీ భవన్ అధికారులు

న్యూఢిల్లీ: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు విస్మరించారు. ఢిల్లీ ఏపీ భవన్ అధికారులు శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని జరపలేదు. మరోపక్క తెలంగాణ భవన్ అధికారులు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా జరపటం గమనార్హం. ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ ఢిల్లీలోనే ఉన్నప్పటికీ జగ్జీవన్‌రామ్ జయంతిని జరపకపోవటంపై విమర్శలు వస్తున్నాయి. జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించ లేకపోవడానికి సరైన కారణాన్ని ఏపీ భవన్ అధికారులు చెప్పలేకపోతున్నారు.

# చంద్రబాబుపై వైసీపీ ఆర్యవైశ్య నాయకుల దుష్ప్రచారం

- **చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే వ్యాపారస్తుల జీవితాలు బాగుపడతాయి**
- **స్పష్టం చేసిన టీడీపీ వాణిజ్య విభాగం నేత దూండి రాకేష్**



అమరావతి(చైతన్యరథం): అసత్యాలు, దుష్ప్రచారాలతో ఆర్య వైశ్యులను తెలుగుదేశం పార్టీ నుంచి, చంద్రబాబునాయుడు నుంచి దూరం చేయలేరని తెలుగుదేశం వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండి రాకేష్ స్పష్టం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దూండి రాకేష్ మాట్లాడుతూ చంద్రబాబు వ్యాఖ్యాలను వక్రీకరిస్తూ వైసీపీ ఆర్యవైశ్య నాయకులు చేస్తున్న దుష్ప్రచారంపై మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో వ్యాపారులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. చంద్రబాబును మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటేనే వ్యాపారాలు బాగుంటాయి, మన పిల్లల భవిష్యత్తు బాగుం టుందని వ్యాపారస్తులందరూ భావిస్తున్నారు. అందువల్లే ఏమీ లేని ఒక అంశంపై వైసీపీ ఆర్య వైశ్య వాణిజ్య విభాగ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు. రావులపాలెంలో జరిగిన ప్రజాగళం సభలో స్థానిక సమస్యలను చెబుతూ రావులపా లాన్ని గంజాయికి అడ్డాగా మార్చారని, అసలు భయం లేకుండా ఎక్కడబడితే అక్కడ దొరికే విధంగా, రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేసి చివరికి కిరాణా కొట్లల్లో కూడా అమ్మడానికి కూడా వైసీపీ నాయకులు వెనకాడటం లేదని చంద్రబాబు చెబితే.. ఆ వ్యాఖ్యలను వక్రీకరించి, వ్యాపారస్తులను చంద్రబాబు ఏదో అన్నాడని వీడియోలను తయారు చేసి అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు చెప్పింది ఒకటి..వీరు ప్రచారం చేస్తున్నదొకటి. ఆర్యవైశ్యులు, కిరాణకొట్ల వాళ్ళందరూ గంజాయి అమ్ము తున్నారని... చంద్రబాబు వ్యాఖ్యలకు పెడర్థాలు తీసి దుష్ప్రచారం చేస్తున్నారని రాకేష్ తప్పుబట్టారు.

### కర్రి రెడ్డి గంజాయి అమ్మకాలు....

రావులపాలెంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కర్రి రెడ్డి(ఆర్యవైశ్యుడు కాదు) కొంత మంది సన్నిహితులతో కలిసి వ్యాపారస్తులను అడ్డంపెట్టుకొని కొన్ని కిరాణా దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నాడు. అతన్ని ఉద్దేశించి కొన్ని దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారని చంద్రబాబు అనడంలో తప్పేంటి? దేనికి పనికిరాని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ఆ వ్యాఖ్యలకు పెడర్థం తీసుకొని..చంద్రబాబు ద్రోహి, వ్యాపారస్తులను, ఆర్యవైశ్యులను కించపరిచాడని వ్యాపారస్తులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడు. చంద్రబాబు వ్యాపారస్తులకు, ఆర్యవైశ్యులకు అన్యాయం చేశాడని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. మీరు సిద్ధమా? నోరు అదుపులో పెట్టుకోవాలని ఎన్నో సార్లు చెప్పా...అయినా మారడం లేదని రాకేష్ నిప్పులు చెరిగారు.

### వైసీపీ అతి చేష్టలు...

వ్యాపారస్తులకు అండ, ఆర్యవైశ్యులకు పెద్ద దిక్కు చంద్రబాబునాయుడు. వ్యాపారస్తులందరూ బాగుండాలని, వారికి అనేక అవకాశాలు ఇచ్చి అన్ని విధాలుగా ఆర్యవైశ్యులకు న్యాయం చేసింది చంద్రబాబు మాత్రమే. అందుకే చంద్రబాబే ముఖ్యమంత్రి అవ్వాలని వ్యాపారస్తులు కోరుకుం టున్నారనే విషయం గ్రహించి ఇటువంటి కుట్రలు పన్నుతున్నారు. వైసీపీ నాయకులకు చేతనైతే వ్యాపారస్తులకు వారు ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలి. అంతేకానీ చంద్ర బాబు వ్యాఖ్యలనే వక్రీకరించి ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదు. చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ నాయకులు ధర్నాకి పిలిస్తే తిప్పికొడితే 30 మంది కూడా రాలేదు. షాపులు తెరవని సమయంలో వీధుల్లోకి వెళ్ళి ఏదో బంద్ చేస్తున్నామంటూ హడావుడి చేసి చంద్రబాబుపై విమర్శలు చేశారు. చంద్రబాబుపై ఇంకొక్క మాట మాట్లాడినా సహించేది లేదు. అసలు ఆర్యవైశ్య అనే పదం చంద్రబాబు నోటినుంచే రాలేదు. కానీ చంద్రబాబు ఆర్యవైశ్యులను ఏదో అన్నారంటూ కుట్ర రాజకీయాలు చేస్తున్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేసే వారిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని రాకేష్ స్పష్టం చేశారు.

### తోక ముడిచిన వెల్లంపల్లి

స్టేట్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అని పెట్టి వ్యాపారస్తులపై విపరీతంగా దాడులు చేయిస్తున్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో టీడీపీకి అనుకూలంగా ఉన్న వ్యాపారస్తులపై దాడులు చేయించారు. వ్యాపారస్తులకు చంద్రబాబే ఎక్కువ న్యాయం చేశాడని ఆధారాలతో సహా నిరూపించడానికి వస్తానని సవాల్ చేస్తే మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తోక ముడిచి నియోజకవర్గం దాటి పారిపోయాడు. ఇప్పుడొచ్చి చంద్రబాబుకు రోశయ్య అంటే కోపమని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాకేష్ దుయ్యబట్టారు.

### రోశయ్య గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు...

చంద్రబాబుకు, రోశయ్యకు ఎటువంటి అనుబంధముందో ఎవరికీ తెలియదు. ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో రోశయ్య కోరిన ప్రతి పనిని ఆర్యవైశ్యుల కోసం చేసిన ఘనత చంద్రబాబుది. ఆయన మరణించినప్పుడు రోశయ్య టీడీపీ వారు కాకపోయినా స్వయంగా చంద్రబాబే వచ్చి ఆయనకు నివాళులర్పించి అనంతరం ఇక్కడ నుంచి హైదరాబాద్‌కు వెళ్ళి రోశయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కనీసం రోశయ్య కోసం సంతాప తీర్మానం పెట్టడం కూడా వైసీపీకి చేతకాలేదు. అటువంటిది రోశయ్య గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదు. ఇవాళ్టికి కూడా రోశయ్య పటానికి దండ వేయని వ్యక్తి కేవలం జగన్ రెడ్డి మాత్రమే. నిజంగా వైసీపీ నాయకులకు ఆర్యవైశ్యుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రోశయ్య చిత్రపటానికి జగన్ రెడ్డి పూల మాల వేశాడని నిరూపించాలి. కర్నూలు, విజయవాడ, అనంతపురంలో టీడీపీ మద్దతుదారులైన వ్యాపారస్తులపై దాడులు చేస్తున్నారు. ఆర్యవైశ్యులను ఇబ్బందులు పెట్టిందే వైసీపీ ప్రభుత్వం. ఇకనైనా సక్రమంగా నడుచుకోవాలి. చంద్రబాబును, టీడీపీని విమర్శించిన ప్రతీ ఒక్కరికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రాకేష్ స్పష్టం చేశారు.

## అంతులేని భూదాహం, ధన వ్యామోహంతో.. ఇంకెందరు బీసీలను బలి తీసుకుంటావు జగన్‌రెడ్డీ

*- మండిపడ్డ యువనేత లోకేష్*

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి, ఆయన పార్టీ నాయకుల భూ దాహానికి అమాయక బీసీలు బలవుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. అంతులేని భూదాహం, ధన వ్యామోహంతో ఇంకెందరు బీసీలను బలి తీసుకుంటావు జగన్‌రెడ్డీ అని లోకేష్ ప్రశ్నించారు.జగన్ మేనమామ కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ముఠా బీసీ సామాజికవర్గానికి చెందిన శ్రీనివాసులు భూమిని కబ్జా చేసి, అత్యంత దారుణంగా హత మార్చింది. కాపాడాల్సిన ఎస్ఐ సునీల్ కుమార్‌రెడ్డి హంతకులకు మద్దతుగా నిలి చాడు. బీసీల భూములు లాక్కొని, చంపేం దుకేనా...నా బీసీలు.. నా బీసీలు.. అంటావ్ జగన్ రెడ్డీ అని లోకేష్ ధ్వజమెత్తారు.

## అండగా ఉంటా ఆశీర్వదించండి

**రాష్ట్రంలో టీడీపీ - జనసేనా కూటమిదే అధికారం**

**ఉరవకొండ ఎన్నికల ప్రచారంలో పయ్యావుల కేశవ్**

ఉరవకొండ (చైతన్యరథం): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా టీడీపి - జనసేన కూటమిదే అధికారం అని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ పట్టణంలో 8వ రోజు లాలూ స్వామీ గుడి, పాత పోస్టాఫీసు, గాంధీ చౌక్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఆ సందర్భంగా పయ్యావుల మాట్లాడుతూ... అధికార దాహంతో జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్నారని, అందుకు ఉదాహరణగా సచివాలయ ఉద్యోగస్తుల ద్వారా ఇంటింటికీ పెన్షన్లను పంపిణీ చేసే వీలున్న కేవలం తన రాజకీయ స్వలాభం కోసమే వృద్ధులను మహిళలను సచివాలయాలకు రప్పించుకొని వారి ఊసురు తీస్తున్నారని అన్నారు. ఉరవకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు అనునిత్యం పనిచేశానని, నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్న తాగు, సాగు నీటి ప్రాజెక్టులు, రోడ్లు, ఆసుపత్రుల నిర్మాణంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, అండగా ఉంటాను ఆశీర్వదించండి అని కేశవ్ కోరారు.

## దేశవ్యాప్తంగా రెండో స్థానంలో ట్రెండింగ్‌లో 'రిజైన్ జగన్'

అమరావతి(చైతన్యరథం): సీఎం జగన్ రాజీనామా చేయాలంటూ నెటిజన్లు ఎక్స్‌లో పోస్టులతో హోరెత్తిస్తున్నారు. #ResignJagan హ్యాష్ ట్యాగ్ శుక్రవారం దేశ వ్యాప్తంగా ఎక్స్‌లో 2వ స్థానంలో ట్రెండ్ అయింది. రాజకీయ లబ్ధి కోసం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగుల పింఛన్ల పంపిణీ అనే ప్రభుత్వ సామాజిక బాధ్యతని విస్మరించిన సైకో జగన్ రాజీనామా చేయాలంటూ వేల సంఖ్యలో నెటిజన్లు ట్వీట్ చేస్తున్నారు. అవ్వా, తాతలకు మద్దతుగా ట్విట్టర్‌లో తెలుగు తమ్ముళ్లు వేల సంఖ్యలో ట్వీట్లు వేస్తున్నారు.



పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### పితృస్వామ్య ప్రేమ!

[illegible]

## జనం దృష్టిలో జగన్

# బడుగుల వంచకుడు!

[illegible]

**ఇయిదేళ్లుగా వివిధ పప్పులు, నిప్పులు, నూనెలు, కోడిగుడ్లు, పాలు, చికెన్, నిత్యావసర ధరలు సామాన్య జనానికి అందనంతగా పెరిగిపోతే సంక్షేమ మంత్రాన్ని జపిస్తూ పేదల ప్రతినిధిగా చెప్పుకొంటున్న జగన్ ఒక్కసారైనా ధరలపై సమీక్షించి తగ్గించే ప్రయత్నం చేశారా? ఐదేళ్లలో ప్రజలపై పన్నులు, చార్జీల రూపంలో లక్షా పదివేల కోట్ల భారం మోపి పేదల ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గు అనిపించడం లేదా? తాను పేదల ప్రతినిధిగా చెప్పుకొంటున్న జగన్‌రెడ్డికి ఊటీకి రెండు విలాస వంతమైన రాజ ప్రాసాదాలు అవసరమా?**

[illegible]

**బడుగులను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం తప్ప కనీసం మనుషులుగా గుర్తించని జగన్ పేదల ప్రతినిధిగా చెప్పుకోవడం సిగ్గు చేటు. జగన్ నిజ స్వరూపాన్ని బడుగులు గుర్తించాలి. సంక్షేమ పథకాలతోనే రాష్ట్రం రామరాజ్యంగా వర్ధిల్లుతుంటే, జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ఇస్తున్న డబ్బులతోనే పేదల బతుకు తెల్లవారితే రాష్ట్రంలో ఏర్పడ్డ దుర్భిక్ష పరిస్థితులకు [illegible] ఎందుకు వలసబాట పట్టారో జగన్ సమాధానం చెప్పాలి. జనం కళ్లలోకి సూటిగా చూస్తూ అబద్ధాలు చెప్పగలిగే నాయకుడు ఎవరంటే జగన్మోహన్ రెడ్డి అని చెప్పాలి.**

## మాటకు మాట



**జగనన్న బస్సు యాత్రకు వస్తున్న జన సందోహాన్ని చూసి బాబుకు వణుకుపుడుతుంది: తానేటి వనిత**



[illegible]

# ఎన్డీయే కూటమి వస్తేనే వాలంటీర్లకు న్యాయం: వేమిరెడ్డి

### - సచివాలయ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేఖం కాదు

నెల్లూరు చైతన్యరథం: వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. సచివాలయ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేఖం కాదని, వైసీపీకి రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రమే టీడీపీ వ్యతిరేకమన్నారు. వచ్చే ఎన్డీయే ప్రభుత్వం వాలంటీర్లకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తి స్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లు కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని వివరించారు.



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉన్నా.. ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ రూ.35తో ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించారని, 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ.200 పింఛన్‌ను రూ.2వేలకు పెంచారన్నారు. 2000 పింఛన్ ఇస్తూ అన్న క్యాంటీన్లు ప్రారంభించి రాష్ట్రంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని గుర్తు చేశారు. ప్రతి పక్షాలను దూషించేందుకే వైసీపీ పింఛన్ల పంపిణీని నిలిపివేసిందని అన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో తప్పకుండా సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇంకెన్ని ప్రాణాలు బలిగొంటావ్ జగన్ రెడ్డీ?

### బీసీల ప్రాణాలు తీస్తున్న వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి - డిమాండ్ చేసిన టీడీపీ నేత వీరంకి గురుమూర్తి



విశాఖపట్నం (చైతన్యరథం): బడుగుబలహీన వర్గాలంటే జగన్మోహన్ రెడ్డికి, ఆ పార్టీ నేతలకు ఎప్పుడూ చిన్నచూపేనని, బీసీల ప్రాణాలతో ఆడుకుంటున్న వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి వ్యాఖ్యానించారు. శుక్రవారం విశాఖపట్నం టీడీపీ కార్యాలయంలో బీసీ నేతలతో సమావేశం నిర్వహించిన ఆయన... కడప జిల్లాలో చోటుచేసుకున్న ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యకు గురైన బీసీ కుటుంబానికి చెందిన శ్రీనివాసుల కుటుంబానికి న్యాయం చేయాలని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. జగన్‌రెడ్డి లాంటి అరాచక శక్తిని రాష్ట్రం నుండి తరిమెందుకు అంత ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి అరాచకాలకు వంత పాదనందుకు తోట చంద్రయ్యని పీక కోసి హత మార్చారని, కంచర్ల జల్లయ్య, అమర్నాథ్ గౌడ్, ఏగిరెడ్డి కృష్ణ లాంటి ఎంతో మంది బీసీల ప్రాణాలను హరించారని అన్నారు. మొన్నటికి మొన్న కడప జిల్లా ఒంటిమిట్టలో చేనేత వర్గానికి చెందిన సుబ్బారావు ఆస్తులు లాక్కుని, కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకునేలా చేశారని, ఇప్పుడు... కడప జిల్లా పెండ్లిమర్రి మండలం యాదాపురంలో శ్రీనివాసులుకు చెందిన ఆస్తిని జగన్‌రెడ్డి మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి ముఖ్య అనుచరుడు నాగపుల్లారెడ్డి కబ్జా చేసి, రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్చేయడం దుర్మార్గమన్నారు. ఘటనపై బాధితుడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. శ్రీనివాసులుకు చెందిన భూమిని కబ్జా చేసిన వ్యక్తే అతికిరాతకంగా చంపేశారని, ఇందుకు ఎస్సై సునీల్ రెడ్డి కేసును నీరుగార్చే కుట్రకు పాల్పడుతున్నారని అన్నారు. బీసీలను అడుగడుగునా మోసం చేస్తున్న జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని గురుమూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కు ఝులక్ ఇచ్చిన కావలి వైసీపీ నాయకులు

### - కావ్యా సమక్షంలో టీడీపీలో చేరిన వంద కుటుంబాలు

కావలి (చైతన్యరథం): సీఎం జగన్ సిద్ధం సభకు కావలికి వస్తున్న వేళ అధికార వైసీపీకి మూడు గ్రామాల ప్రజలు ఝులక్ ఇచ్చారు. కావలి మండల కన్వీనర్ ఆవుల రామకృష్ణ నేతృత్వంలో గ్రామ నాయకులు ఆవుల సుబ్రమణ్యం, స్వాములు, పెద్ద వెంకయ్య, చెంచంగారి చిట్టిబాబు, ప్రళయకావేరి యనాది, వావిళ్ళ గోవిందు, కొండూరు జాలయ్య తదితరుల నేతృత్వంలో వెంకటేశ్వరపురం, లక్ష్మీపురం, ఆదినారాయణపురం గ్రామాలకు చెందిన సుమారు వంద కుటుంబాలు కావ్యా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరాయి. ముసునూరు టీడీపీ కార్యాలయంలో వైసీపీ నాయకులకు కావ్యా కృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నెలరోజులు కష్టపడితే వైసీపీ రాక్షస ప్రభుత్వాన్ని తరిమేద్దామని అన్నారు. పదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రజల సమస్యలు గాలికొదిలేశారని, సహజ వనరులను దోచుకునేందుకే సమయం వెచ్చించారని అన్నారు. 30 గ్రామాల ప్రజలకు రహదారి మార్గమైన తుమ్మలపెంట రోడ్డును కమిషన్లకు కక్కుర్తిపడి వదిలేశారని దుయ్యబట్టారు. ట్రంక్ రోడ్డుకు అదే గతి పట్టించారన్నారు. అనేక ప్రజా సమస్యలు గాలికి వదిలి గ్రావెల్, సముద్ర ఇసుక, చెరువుల్లో మట్టి, రియల్ దందాలు అలా అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. ప్రశ్నించిన వారిని వేధించి అక్రమ కేసులు పెట్టి



భయభ్రాంతులకు గురిచేసారని ఆరోపించారు. పలు ఘటనలను ప్రస్తావిస్తూ ప్రజల రక్షణ బాధ్యతలు చూడాల్సిన ఎమ్మెల్యే భక్షకుడిగా అవతారం ఎత్తారని ధ్వజమెత్తారు. ఇలాంటి ఎమ్మెల్యే మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. నెల రోజులు అప్రమత్తంగా ఉండి నలుగురికి చెప్పి సైకిల్ గుర్తుకు ఓటు వేపించాలని తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం దేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు బటన్ నొక్కితే వైసీపీ ఇంటికే..

### - జగన్ పాలనలో అన్ని వర్గాలకు నష్టం
### - కూటమిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, కోఆర్డినేటర్ "పిల్లి" దంపతుల ప్రచారం

కాకినాడ రూరల్ (చైతన్యరథం): రాష్ట్రంలో అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి బటన్ నొక్కేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గం కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. కాకినాడ అర్బన్ పరిధిలోని 48వ డివిజన్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులు వంతం నానాజీ, తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌కి మద్దతుగా ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజక కోఆర్డినేటర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ... గత ఎన్నికల ముందు జగన్ చెప్పిన మాయ మాటలు నమ్మి జనం మోసపోయారని, ఇప్పుడు వాస్తవాలు తెలుసుకొని జగన్ నిజస్వరూపం ప్రజలకు అర్థమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని



ప్రజా సంక్షేమం కాంక్షించే ఈ కూటమికి విజయం చేకూర్చాలని ఆయన కోరారు. వైసీపీ పాలనలో రాష్ట్రం రావణ కాష్టంగా మారిందని టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రశాంతత నెలకొంటుంది అన్నారు. అప్పుల ఆంధ్రగా మారిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి దిశగా నడిపించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేందుకు తామంతా సంసిద్ధంగా ఉన్నామని, టీడీపీ, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యమని తెలిపారు.

# ఎన్డీయే కూటమి లక్ష్యం.. ఏపీలో సైకో పాలన అంతం

### - నందిగామలో తంగిరాల సౌమ్య పర్యటన



నందిగామ (చైతన్యరథం): రాష్ట్రంలో సైకో పాలన అంతం కావాలనే లక్ష్యంతో ఎన్డీయే కూటమి పనిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం, గుడిమెట్లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ చూడని అరాచక పరిస్థితులు నేడు నియోజకవర్గంలో చూస్తున్నామని, మొండితోక వసూల్ బ్రదర్స్ జగన్మోహన్ రావు, అరుణ్ కుమార్ నేతృత్వంలో నియోజకవర్గంలో అవినీతి తాండవిస్తుందన్నారు.

ప్రశ్నిస్తున్నవారిపై దాడులకు పాల్పడుతూ టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పంచాయతీ వ్యవస్థలను నిర్వీర్యం చేయ డంతో పాటు... స్థానిక సంస్థల అధికారాలను లాగేసుకున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మన గ్రామంలో తాగునీటి సమస్య ఏవిధంగా ఉందో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే... నందిగామ నియోజకవర్గంలో తాగు, సాగు నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మన ప్రాంత చిరకాల కోరిక వెంకటమ్మ కట్ట పూర్తి చేసి ప్రజల అందిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే అమరావతి వద్దు... మూడు రాజధానులు ముద్దు అంటూ పాదయాత్రలు చేయడం మన దౌర్భాగ్యమని, ఇలాంటి నాయకత్వం.. నాయకులు మనకు కావాలా? అభివృద్ధిని కాంక్షించే నాయకులు కావాలా? ఒక్కసారి ఆలోచించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# పవన్ కళ్యాణ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం

### పిఠాపురంలో టీడీపీ నేత వర్మ ఎన్నికల ప్రచారం



పిఠాపురం (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని నియోజకవర్గ టీడీపీ నేత ఎస్.వీ.ఎస్.ఎన్ వర్మ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో వర్మ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో గాజుగ్లాస్‌పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి తప్ప గడిచిన ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం వైసీపీ ప్రభుత్వం చేపట్టలేదన్నారు. నాడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, రైతాంగానికి నాడు పుష్కలంగా సాగునీరు అందించామన్నారు.

ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ఏలేరు ఫేజ్- 2 ఆధునీకరణ పనులు మొదలు పెట్టి రైతులను ఆదుకుంటామని అన్నారు. ఐదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన వైసీపీ అభ్యర్థి గీత నేడు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని అన్నారు. ఆమెకు ప్రజా సమస్యలు పట్టవని కరోనా సమయంలో ప్రజల్ని గాలికొదిలేశారని అన్నారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి రాగానే పిఠాపురం మరింత ఎక్కువగా అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు నూటికి నూరు శాతం అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉలవకాయల దేవేంద్రుడు, ఓరుగంటి వీరబాబు, మల్లిపూడి వీరబాబు, మడికి ప్రసాద్, రావు దొరగారు, మని బాబు, వినయ్ నాయుడు, దుళ్ల లచ్చబాబు జనసేన నాయకులు అల్లం దొరబాబు, సురిశెట్టి జయకృష్ణ, ఓరుగంటి రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం: దేవినేని ఉమా

మంగళగిరి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఏపీ జలవనరుల శాఖ మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు కొనియాడారు. శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా మంగళగిరి కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సేవలను దేవినేని ఉమా స్మరించుకొన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు మరియు పార్టీ నేతలతో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అత్యంత పేదరికంలో జన్మించిన బాబూ జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని తెలిపారు. జాతీయోద్యమంలో పాల్గొన్న జగ్జీవన్‌రామ్ రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగానూ సేవలందించారని గుర్తు చేశారు.



స్వాతంత్ర్యానంతరం అనేక మంత్రి పదవులకు వన్నె తెచ్చారని పేర్కొన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు జగ్జీవన్‌రామ్ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు. జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## మంగళగిరిలో ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన టీడీపీ, జనసేన, ఎమ్మార్పీఎస్ నాయకులు**



మంగళగిరి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దళిత సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు గొప్పవని గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను మంగళగిరి పట్టణ, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ దగ్గర ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి టీడీపీ, జనసేన, ఎమ్మార్పీఎస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అంతకు ముందు ఎమ్మెస్పెస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మైనర్ బాబు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితోపాటు, పలు మంత్రిత్వశాఖలు చేపట్టి అన్ని రంగాల్లో తనదైన పాత్రను పోషించి దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని కొనియాడారు. దళితులు, బీసీలు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మిక ఉద్యమాలను నడిపారని తెలిపారు. జీవిత పర్యంతం పేదలు, పీడితవర్గాల సంక్షేమం, హకుల సాధన కోసం పనిచేసిన బాబూ జగజ్జీవన్‌రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ'గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో దళితులు అంటరానితనానికి గురి అవుతున్నారని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో 188 మంది దళితులు హత్యలకి గురయ్యారని.. 6వేల మంది మీద కేసులు పెట్టారని మండిపడ్డారు. దళితులని చంపిన ఎమ్మెల్సీని పక్కన పెట్టుకొని సీఎం తిరుగుతున్నారన్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో దళితులు అంతా ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే జగ్జీవన్ రామ్‌కు మనము ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

## బాబూ జగ్జీవన్‌రామ్‌కు వర్ల కుమార్ రాజా ఘన నివాళి

**నియోజకవర్గం వ్యాప్తంగా బాబూ జగ్జీవన్ రాం స్ఫూర్తి నింపేలా వర్ల కుమార్ రాజా ర్యాలీ**

పామర్రు (చైతన్యరథం): ప్రజలకు స్వేచ్ఛా వాయువులు అందించినపుడే అసలు సిసలైన ప్రజాస్వామ్యం సిద్ధించినట్లని చాటిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా కొనియాడారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అత్యంత పేద కుటుంబంలో పుట్టినప్పటికీ, పట్టుదలతో కష్టబడి ఉప రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన క్రమం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. స్వాతంత్రోద్యమ పోరాటం, సాంఘిక సంస్కరణల కోసం తపించిన విధానం చిరస్మరణీయం. కేంద్ర వ్యవసాయ శాఖామంత్రిగా హరిత విప్లవం కోసం బాబూ జగ్జీవన్‌రామ్ చేపట్టిన సంస్కరణలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. అలాంటి మహనీయుని అడుగు జాడల్లో నడిచేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలన్నారు. జగన్ రెడ్డి లాంటి అవినీతి పరుల్ని, ప్రజాస్వామ్యాన్ని



అపహాస్యం చేసే అరాచక శక్తుల్ని గద్దె దించాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నపుడే అసలైన నివాళి అర్పించినట్లుగా భావించాలని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేష్, బిజెపి నాయకులు కొల్లూరి రమేష్, కొదరవల్లి ప్రవీణ్ చంద్ర, చలసాని రమేష్, వీరపనేని శివరాం ప్రసాద్, రాజులపాటి శ్రీనివాస్, లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణాజిల్లా నాయకులు, పార్లమెంట్ నాయకులు, నియోజక వర్గ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, తెలుగు మహిళలు, యువత, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సిద్ధం సభలతో పాటు కరవుపీడిత రైతుల్ని పరామర్శించండి జగన్

**- మద్దిరాల, పోతవరంలో సూపర్ సిక్స్ పథకాలపై ప్రత్తిపాటి ప్రచారం**

చిలకలూరిపేట (చైతన్యరథం): మేమంతా సిద్ధమంటూ రాష్ట్రమంతా ఎన్నికల ప్రచారం చేస్తోన్న జగన్ అదే పనిలో భాగంగా కరవుపీడిత రైతుల్ని పరామర్శించి వారి కన్నీళ్లు తుడవాలని డిమాండ్ చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. వందేళ్లలో ఎప్పుడూ లేనంత వర్షాభావం, కరవు పరిస్థితులు నెలకొంటే బాధిత ప్రాంతాల్ని రైతులు, ప్రజల్ని కనీసం పట్టించుకునే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి, అధికారపక్షం లేకపోవడం చాలా శోచనీయమైన విషయమన్నారు ప్రత్తిపాటి. చిలకలూరిపేట మండలం మద్దిరాల, పోతవరంలో ఎన్నికల శంఖారావం, సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు ప్రత్తిపాటి. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్తూ ప్రజల కష్టాలు వింటుంటే కడుపు తరుక్కుని పోతోందన్నారు. ప్రభుత్వం ఎంత ఎన్నికల హడావుడిలో ఉన్నా కరవు



ఉపశమన చర్యలపై కాస్త దృష్టి పెట్టాలన్నారు. సిద్ధమంటూ ప్రజల్లోకి వెళుతున్న ఈ సందర్భంలో అయినా ముఖ్యమంత్రి కనీసం ప్రజల తాగునీటి కష్టాలకైనా పరిష్కారం చూపించాలని ప్రత్తిపాటి కోరారు.

# ఇంకా ఎంతమంది బీసీలను బలితీసుకుంటావు జగన్

**- పీకలు కోసి, ఆత్మహత్యలకు ప్రేరేపించడం కూడా... బీసీలను ఉద్ధరించినట్లా?**

**- బడుగు జీవుల ప్రాణాలు తీస్తున్న జగన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొడదాం**

**- గుంటూరు జిల్లా బీసీ విభాగం ఆధ్వర్యంలో ఆందోళన**

గుంటూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి ప్రాణాలకు గ్యారెంటీ లేదని, ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ... అడ్డొచ్చిన వారిని చంపుకుపోవడమే జగన్ మార్క్ రాజకీయమని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కడపలో వైసీపీ భూదాహానికి బలైన మరో బీసీ వ్యక్తి హత్యను నిరసిస్తూ జిల్లా బీసీ నాయకులు నగరంలోని జ్యోతిరావుపూలె విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి... పూలె విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... పీకలు కోసి, ఆత్మహత్యలకు ప్రేరేపించడం కూడా బీసీలను ఉద్ధరించినట్టేనా? అని ప్రశ్నించారు. ఇంకా ఎంత మంది బీసీల ప్రాణాలు బలితీసుకుంటావు? జగన్ అంటూ మండిపడ్డారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో తోటచంద్రయ్య, కంచర్ల జల్లయ్య, అమర్నాథ్‌గౌడ్, నందం సుబ్బయ్య, చేనేత వర్గానికి చెందిన సుబ్బారావు, ఏగిరెడ్డి కృష్ణ ఇలా ఎంతో మంది బీసీలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కడప జిల్లా పెండ్లిమర్రి మండలం యాదాపురంలో శ్రీనివాసులు అనే బీసీ వ్యక్తికి చెందిన ఆస్తిని జగన్‌రెడ్డి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్య అనుచరుడు నాగపుల్లారెడ్డి కబ్జా చేసి, రెవెన్యూ అధికారులతో కలిసి రికార్డులు మార్చేయడం దుర్మార్గమన్నారు. తన భూమి కబ్జాకు గురైందని బాధితుడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడాన్ని జీర్ణించుకోలేని వారు శ్రీనివాసులను అతని పొలంలోనే హత్య చేశారని అన్నారు. ఎస్సై సునీల్ రెడ్డితో కలిసి దోషులు కేసును నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నా బీసీ... నా బీసీ అంటూ.. బహిరంగ సభల్లో దీర్ఘాలు తీసే జగన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని వేములకొండ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ భాగం ప్రధాన కార్యదర్శి మాదాల చిన్న కొండలరావు, గుంటూరు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గట్టి శ్రీనివాసరావు, తెనాలి నియోజకవర్గం బీసీ విభాగం అధ్యక్షులు గిరి గణేష్, యాదవ జిల్లా సాధికార కన్వీనర్ బెళ్ళ వెంకటేశ్వరరావు, బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి తుమ్మెటి మురళి, బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆరాధ్యుల వెంకటరమణ, గౌడ సాధికారిక జిల్లా మెంబెర్ మొఖరాల రాము, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ భాగం ఉపాధ్యక్షులు మారం కిషోర్, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దేవెళ్ళ మల్లికార్జున్, ఈగ వీరయ్య, విశ్వబ్రాహ్మణ జిల్లా సాధికార కన్వీనర్ జంపని నాగేశ్వరరావు, 55 డివిజన్ అధ్యక్షులు మేకపోతుల సోమశేఖర్, గాలి శ్రీనివాస్ తదితర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి

**ఆయన సింగిల్‌గా కాదు... శవాలతో వస్తాడు - జగన్ ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ**

గుంటూరు (చైతన్యరథం): శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా జగన్‌రెడ్డి నిలుస్తున్నారని, ఆయన సింగిల్‌గా కాదు... శవాలతో వస్తాడని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 2014లో తండ్రి శవాన్ని, 2019లో బాబాయి శవాన్ని, 2024లో పెన్షనర్ల శవాలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... శవ రాజకీయాలు చేయడం జగన్‌కు అలవాటుగా మారిందన్నారు. పింఛన్లపై వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తుందని, సొంత కాంట్రాక్టర్లకు రూ.13వేల కోట్లు దోచిపెట్టిన జగన్... అవ్వాతాతలకు మాత్రం పింఛన్లు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపుపై నమ్మకం లేకపోవడంతోనే పింఛన్ల వ్యవహారన్ని రాజకీయ



రంగుపులిమి, రాష్ట్రంలోని పండుటాకుల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారికంగా ఉన్న 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్కరోజులోనే ఇంటింటికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టవచ్చునని, అయితే ఖజానాలో నిధులు లేకపోవడంతోనే పింఛన్ల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకునేందుకే తిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. పెన్షన్ డబ్బులు లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని ఏప్రిల్ 2వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా పెన్షన్లు సచివాలయాలకే వచ్చి తీసుకోవాలని తిరిగి ఆదేశాలు జారీ చేయడం వెనుక భారీ కుట్ర దాగుందన్నారు. వైసీపీ శవ రాజకీయాలకు సీఎస్ జవహర్‌రెడ్డి, సీఎం కార్యాలయ ఓఎస్డీ ధనుంజయరెడ్డి, శశిభూషన్‌ల సహకారం అందించారని ఆరోపించారు. మే 13న జగన్‌రెడ్డి పాపాలు పండే రోజుని... ఆ రోజుతో రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిపోతుందన్నారు. చంద్రబాబునాయుడు హామీ ఇచ్చినట్లుగా వృద్ధులకు నెలకు రూ.4వేలు పింఛన్ ఇంటి వద్దకే అందిస్తారని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.

# కూటమి అధికారంతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం

ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): టీడీపీ-బీజేపీ-జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రాజమహేం ద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ-బీజేపీ-జనసేన పార్టీల కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 3వ డివిజన్‌లో శుక్రవారం బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నాయకులు జక్కంపూడి అర్జున్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాడేపల్లి గూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు తదితరులతో కలిసి ఆదిరెడ్డి శ్రీనివాస్ డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి కూటమి మ్యానిఫెస్టో పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అధికారంలో ఉండగా జగన్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం వారు అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించి మన భవిష్యత్తును అందంగా తీర్చు దిద్దుకోవాల్సింది మనమేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదన్నారు. గత ఐదేళ్ల లో ఏపీ అభివృద్ధి కుంటుపడిరదన్నారు. జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్న సంకల్పాలు తీసు కోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన అభ్యర్థిత్వాన్ని బలపరిస్తే రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభి వృద్ధి చేస్తామన్నారు. తమ కూటమి అధికారం లోకి వస్తే గోదావరి వెంటబడి టూరిజం అభి వృద్ధి చేయడం, శాశ్వత అభివృద్ధి పనులు చేప ట్టడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ - బీజేపీ - జనసేన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లా అశీస్సులు మానవాళిపై ఉండాలి

**రాష్ట్రానికి మంచిరోజులు రావాలి : వేగుళ్ల జోగేశ్వరరావు**

మండపేట (చైతన్యరథం): సర్వ మానవాళికి మేలు చేసే దివ్య ఖురాన్ అవతరించిన దివ్య పవిత్ర మాసం రంజాన్ నెలలో ఆ అల్లా కరుణా కటక్షాలు మానవాళిపై ఉండాలి నియోజకవర్గ శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట వేగుళ్ళ వీర్రాజు సెంటర్‌లోని మసీద్ వద్ద ముస్లింలకు వేగుళ్ళ శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. తొలుత ఉపవాస దీక్ష విరమణలో పాల్గొన్న ఆయన... ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్రానికి మంచిరోజులు రావాలని, సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ఆ అల్లాను ప్రార్థించినట్లు జోగేశ్వరరావు తెలిపారు. అనంతరం మైనారిటీ సోదరలకు ఘనంగా ఇఫ్తార్ విందు ఇచ్చారు. వేగుళ్ళ స్వయంగా ఇఫ్తార్ వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ... నియోజకవర్గంలో మైనారిటీలకు ఏ కష్టమొచ్చినా... వారివెన్నంటి ఉండి రక్షిస్తున్నానని అన్నారు. కుల,మత విద్వేషాలు లేకుండా ఇక్కడ అందరూ కలిసిమెలసి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఇస్లాంలో అత్యంత ప్రాధాన్యత వున్న రంజాన్ ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లింలకు జోగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, వేగుళ్ళ అజయ్‌బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, బుంగా సంజయ్, మందపల్లి దొరబాబు, బొడ్డు రామకృష్ణ, చుండ్రు సోమరాజు, పిట్టా రాజబాబు, మండపేట జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎండి అల్తాఫ్, కరీం ఖాదరి, సల్మాన్ హుస్సేన్, ఎండి అబ్దుల్ రజాక్ బదా, ఎం.డి గయసుద్దిన్, కరీం, సయ్యద్ అలిషా గాంధీ, జిల్లా నూర్ బాష్ సంఘం అధ్యక్షులు షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- శ్రేణులకు సూచించిన దామచర్ల జనార్థన్ రావు**

ఒంగోలు (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ, నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూటమి అభ్యర్థి దామచర్ల జనార్థన్‌రావు వ్యాఖ్యానించారు. శుక్రవారం నగరంలోని అష్టోనా ఫంక్షన్ హాల్ నందు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లతో నగర కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్థన్‌రావు మాట్లాడుతూ... భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి జనంలోకి తీసుకెళ్ళాలన్నారు. ఓటరు జాబితాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. జగన్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం లభించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో ఉచిత పథకాల పేరుతో పది రూపాయలు ఇస్తూ వంద



రూపాయలు లాక్కుంటున్నారని ప్రజలకు తెలియజేయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న, అన్నివర్గాల వారికి న్యాయం జరగాలన్న టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని గెలిపించాలని దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి సమక్షంలో టీడీపీ చేరిన మాజీ కార్పోరేటర్



నెల్లూరు చైతన్యరథం: మాజీ కార్పొరేటర్, 26వ డివిజన్ వైసీపి ఇన్‌ఛార్జ్ మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, 29వ డివిజన్ వైసీపి నేత దయాకర్ ముదిరాజ్‌లు వైసీపిని వీడారు. వారిద్దరూ 500 మంది అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వీరంతా పసుపు కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్‌తో పాటూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని అనేక మంది వైసీపి డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు త్వరలోనే తెలుగుదేశం పార్టీలో చేరనున్నారని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో వైసీపి నేతలు స్వచ్ఛంధంగా టిడిపిలో చేరుతున్నారని, త్వరలో జరిగే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర్లు యాదవ్‌కు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత రూప్ కుమార్ యాదవ్ కూడా పాల్గొన్నారు.

# చైతన్యరథంపై ఎన్నికల ప్రచారం

**- వాహనాన్ని ప్రారంభించిన గూడూరి ఎరిక్షన్ బాబు**



యర్రగొండపాలెం (చైతన్యరథం): నియోజకవర్గంలో టీడీపీ నేత గూడూరి ఎరిక్షన్‌బాబు నూతనంగా రూపొందించిన చైతన్యరథం ప్రచార వాహనాన్ని శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన యాత్రకు ముందుగా సర్వమత ప్రార్థనలు చేశారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండో రోజు జోరుగా కాకర్ల ఎన్నికల ప్రచారం



ఉదయగిరి చైతన్యరథం: సీతారామపురం మండలంలోని గుండుపల్లి, పబ్బులేటిపల్లి, మారం రెడ్డిపల్లి పంచాయతీల్లో రెండో రోజు శుక్రవారం కూడా ఉదయగిరి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ జోరుగా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ పుట్టిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి ఏదో ఒకటి చేయాలనే ఆశతో వచ్చానని, ప్రజలంతా తనను ఆశీర్వదించి ఆదరించాలన్నారు. మార్పు కావాలంటే కచ్చితంగా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, మహిళలకు ఆర్థిక స్వాలంబన, రైతులకు సాగునీరు వంటన్నింటినీ టిడిపి తరపున తాను కచ్చితంగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటీ ల గురించి ప్రజలకు వివరించి, పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కప్ప ప్రభాకర్ రాజు, చింతల శ్రీనివాసులు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, ముత్తం శెట్టి చెన్నకేశవులు, నేలటూరి జాషువా, జ్యోతి, భాగ్యమ్మ,గాజులపల్లి చంద్రారెడ్డి, కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కల్లూరి జనార్ధన్ రెడ్డి, అబ్రహం, తదితరులతో పాటు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సింగిల్‌గా కాదు
శవాలతో వస్తాడు!
2014
తండ్రి
2019
బాబాయ్
2024
పెన్షనర్లు